



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 17 సెప్టెంబరు 2025 పేజీలు 8

# ఒకేరోజు 5 వేల మొక్కలు నాటాలి

దసరా తర్వాత విద్యార్థులతో నాటించేలా చర్యలు తీసుకోవాలి

మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలి

ఒంగోలు నగరం పచ్చదనంతో నిండిపోవాలి

మున్సిపల్ అధికారులు, కళాశాల ప్రతినిధుల సమీక్షలో ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దసరా తర్వాత ఒకే రోజు ఒంగోలు నగరంలో 5 వేల మొక్కలు విద్యార్థులతో నాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం నందు కార్పొరేషన్ అధికారులు, కాలేజీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ దసరా పండగ తరువాత ఒంగోలు నగరంలో 5 వేల మొక్కలు 5 వేల మంది విద్యార్థులు ఒక్కే రోజు మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలి అన్ని సూచించారు. ఒక్కో మొక్క ఒక్కో విద్యార్థికి అప్పజేప్పి వారి ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే అవి భవిష్యత్తులో ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయని తెలి పారు. ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరావు, అధికారులు పాల్గొన్నారు.





రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ల సమావేశానికి సంబంధించి రెండో రోజు హాజరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, అలాగే బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్‌లు హాజరయ్యారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాలి

ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలి

స్మార్ట్ మీటర్లపై ప్రజల్లో అపోహలను తొలగించాలి

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో నిర్లక్ష్యం వీడాలి

సమీక్షలో ఏపి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించాలని ఏపి సిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి సూచించారు. మంగళవారం ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఏపి సిపిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్–ఎస్, పిఎం సూర్య ఘర్ పురోగతి మీద వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల

మిగతా 6లో



# మంత్రి స్వామిని కలిసిన జిల్లా కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ రాజాబాబు మంగళవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై ఇరువురు చర్చించారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో 22 నుంచి దసరా ఉత్సవాలు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, సతీమణి లక్ష్మీ పద్మావతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దసరా సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో శిద్ధా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరపనున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 22 సోమవారం సాయంత్రం 6 గంటలకు మాజీమంత్రి శిద్దా రాఘవ రావు, శిద్దా లక్ష్మిపద్మావతి దంపతులు, వారి సోదరులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల వేడుకలు అంకురార్పణ జరుపనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం తొలి రోజు శ్రీ వాసవి అమ్మవారు, శ్రీ పార్వతీదేవి అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారని తదుపరి బాలికలకు శ్రీ నవదుర్గదేవి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకలలో రెండవ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, రాత్రి హరిద్రాభిషేకం, మూడవ రోజు బుధవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ తదుపరి అమ్మవారికి ధాన్యాభి షేకం, నాలుగవ రోజు గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణ రాత్రికి అమ్మవారికి కుంకుమాభిషేకం, శుక్రవారం అయిదో రోజు అమ్మవారు శ్రీ మహా లక్ష్మి దేవి అలంకరణ రాత్రికి అష్టలక్ష్మి, నోట్లతో అలంకరణ వేడుకలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత దేవి అలంకరణ రాత్రికి అష్టోత్తర శత వస్త్ర అలంకరణ, ఆదివారం ఏడో రోజు అమ్మవారు కంచి కామక్షి దేవి రాత్రికి సువాసిని పూజ జరుపనున్నట్లు తెలుపారు. సోమవారం ఎనిమిది వ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారని సరస్వతి పూజ, భరత నాట్యం ప్రదర్శన ఉంటుంది నిర్వాహకులు తెలిపారు. తొమ్మిదవ రోజు మంగళవారం కనక దుర్గ దేవి, అలంకరణ రాత్రికి అమ్మవారికి వన దుర్గ దేవి అలంకారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం పదో రోజు ఉదయం మహిషశుర మర్దని అమ్మవారు సాయంత్రం

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పురుగుమందులు అతి తక్కువ రేట్లకే విక్రయం

నగరం, మేజర్‌న్యూస్: రైతులకు అవసరమైన అన్ని పంటలకు అన్ని రకాల కషాయం, పురుగు మందులు అతితక్కువ రేట్లకే విక్రయిస్తారని, స్వయంగా తయారు చేసుకోలేని ప్రకృతి వ్యవసాయ రైతులు ఈ కషాయాలు ఆయా ప్రకృతి వ్యసాయ కేంద్రాల ద్వారా తక్కువ ధరకు కొనుగోలుచేసి అధిక లాభాలు పొందాలని ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం జిల్లా ప్రాజెక్టు మేనేజరు హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూడివాడలో ఆయన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులకు అవసరమైన కూరగాయల విత్తనాలు, దోమల ఉధృతిని తెలిపే అట్టలు, పురుగులను నియంత్రించే బుట్టలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, ఎడిపిఎం జె. మోహన్, ఎన్ఎఫ్ఏ వరదానం, యూనిట్ ఇన్‌చార్జి కె. మారయ్య, కెఆర్‌పి సుజాత, విఏఏ భూలక్ష్మి, షాపు ఓనర్ బడుగు బుల్లికోటయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అక్రమాలను నియంత్రించేందుకే స్మార్ట్‌కార్డులు

నగరం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేదలకు అందజేసే రేషన్ సరఫరాలో అవినీతి, అక్రమాలను నియంత్రించేందుకు స్మార్ట్‌కార్డులు తీసుకు వచ్చిందని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి అన్నారు. మంగళ వారం మండల కేంద్రమైన నగరం రేషన్ షాపు నెం.1 వద్ద స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా క్యూఆర్ కోడ్‌తో కూడిన ఈ కార్డుతో రేషన్ తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్, మండల తహశీల్దారు జి. నాంచారయ్య. ఎంపీపీ విచారపు వీరయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, జడ్‌పిటీసీ సభ్యురాలు నాగ మణి, కూటమి పార్టీల నాయకులు లుక్కా గుడారంకయ్య, మత్తి భాస్కరరావు, ఇంకొల్లు మాణిక్యరావు, ఉప్పాల చెన్నకేశవులు, పివి చింతారావు, మోర్ల శ్రీని వాసరావు, డీలరు కాసూరి తిరపతమ్మ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బలిజేపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: నిత్యవసర సరుకులు అవకతవకలు లేకుండా పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతగానో ఉపకరిస్తాయని జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోప్పలపూడి సుధాకర్ తెలియజేశారు. మంగళ వారం మండలంలోని బలిజేపల్లి గ్రామంలో రేషన్ వినియోగదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ వెంకటేశ్వర్లు. బుచ్చి బాబు, సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు,రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.



## స్క్వాష్ జిల్లా జట్టుకు హైవెండ్ విద్యార్థులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన స్క్వాష్ ఆటల పోటీలలో అండర్-14,అండర్-17 విభాగంలో హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు హైవెండ్ హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయచంద్రరావు తెలిపారు. అండర్-14 లో చందన, వర్శిత,స్వర్ణలత ,అమృత వర్శిని,అండర్ -17 విభాగంలో గీతిక, శ్రావణి, అక్షయ,శ్రీలక్ష్మి, అండర్ -14 బాలుర విభాగంలో వివేక్, అభినవ్ అరుణ్, కిశోర్, అండర్ -17 విభాగంలో శ్రీహర్షవర్ధన్ లు త్వరలో కాకినాడ జిల్లాలో జరగబోయే రాష్ట్రసాయి పోటీలలో గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని ఉదయచంద్రరావు తెలిపారు. వీరిని డైరెక్టర్లు బొడ్డు సాయి మహేంద్ర బాబు,చాందిని,పిడి బత్తుల వీరశేఖర్ ,ఉపాధ్యాయులు అభినందించారు.

# స్మార్ట్ కార్డులతో సరుకుల పంపిణీ సులభతరం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ సులభతరం అవుతుందని, అదేవిధంగా పారదర్శకంగా జరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు, మంగళవారం జంపని,కొల్లూరు గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అందించే నిత్యవసర సరుకులు పంపిణీని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని రేషన్ కార్డులపై తమ ఫోటోలు వేసుకొని ప్రభుత్వ సొమ్మును తమ సొమ్ము దానం చేస్తున్నట్టు సృష్టించుకున్నారన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటమి ప్రభుత్వం పేదలకు అందించే నిత్యవసర సరుకులు పారదర్శకంగా పంపిణీ జరగాలన్న ఉద్దేశంతో స్మార్ట్ కార్డులు





ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్మార్ట్ స్టేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,తహసిల్దార్ సుశీల, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్,మైనేని మురళి కృష్ణ,మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్,కోటేశ్వరరావు,పార్టీ నాయకులు ఉప సర్పంచ్ పల్ల వాసు,షేక్ అనీఫ్, వట్టిప్రోలు యోబు,వేల్పుల రవి ప్రసాద్,వేల్పుల జయప్రకాష్,గవిని లక్ష్మీ దుర్గ,దొప్పలపూడి సుధాకర్, వేమూరి శేషుబాబు,కూచిపూడిరవి కిరణ్,తేజ ప్రసాద్,రెవెన్యూ శాఖ అధికారులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన అనగాని శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: క్యూ ఆర్ కోడ్ తో కలిగిన స్మార్ట్ రేషన్ కార్డుతో ఎంతో ఉపయోగం ఉంది అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం చెరుకుపల్లి టౌన్ లో గల షాప్ నెంబర్ 0750240 ( నాగుల లీల గుడారంకమ్మ) షాపు వద్ద స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ సిహెచ్. పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 18 వేల ఆరు స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యే అన్నారు. వీటిని ప్రతి గ్రామంలోని వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ద్వారా రెండు మూడు రోజుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి కార్డులు పంపిణీ చేస్తారన్నారు . కార్డులోని సవరణలు ఏమైనా ఉంటే లబ్ధిదారులు అక్టోబర్ 31వ తేదీ లోపు ఎటువంటి రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అక్టోబర్ 31 తర్వాత 50 రూపాయలు రుసుముతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మొహ మాటం రాధాకృష్ణమూర్తి, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగుల పున్నారావు, తెదేపా నాయకులు దీవి రాంబాబు, మల్లాది రామకృష్ణ, సొంటి సుబ్బయ్య, విస్సంశెట్టి శ్రీనివాసరావు, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, మత్తి శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు, సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్



రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ను రూపొందించిందని ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్.డాక్టర్ కె పృధ్వి గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక వైద్యశాలలో బ్రోచర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబరు 2 వరకు దేశవ్యాప్తంగా సాగే స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్'ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వస్ద నారీ - సశక్త్ పరివార్ అభియాన్'ను మహిళలు బాలింతలు చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 22వ తేదీ మెడికల్ క్యాంపు రెడ్ క్రాస్ తో కలిసి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ ప్రారంభిస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ముమ్మలనేని రమేష్, ఏ .వేణు పాల్గొంటారని తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు సంపాదించిన దానిలో కొంత దానం చేసే అలవాటును చిన్నప్పటి నుంచే అలవాటు చేసికోవాలని ప్రధానోపాధ్యాయులు పి.విజయ భాస్కరరెడ్డి అన్నారు. కర్లపాలెం ఎంవిరాజుపాలెం లోని మోడరన్ ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కె ఓ ఎన్ ఎం ప్రసాద్ సహకారంతో విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు, పెన్ లు అందజేశారు. ఈ సందర్భంగా విజయ భాస్కరరెడ్డి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఇందుమతి, ఉషా కిరణ్, సునీత,వాసవి క్లబ్,క్వీన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మయ్య,ఆలపాటి అనూష,మాజీ అధ్యక్షులు కోడూరుచంద్రం, కె. రామకృష్ణారావు, వై.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్ టెక్నాలజీతో సాగు సులభతరం

అద్దంకి మేజర్‌న్యూస్: డ్రోన్ టెక్నాలజీతో సాగు సులభతరం చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. పేరాయపాలెం మరియు మోదేపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా వ్యవసాయాధికారి ఆత్మ,ప్రకాశం వారి సౌజన్యంతో రైతులకు డ్రోన్ ద్వారా మందులు పిచి కారీ విధానం చూపించారు. నానో యూరియా,నానో డి.ఏ. పి. మరియు మందులు అందించారు.నానో యూరి యా వాడే టప్పుడు ఇతర పురుగు మందులు కలిపి పిచికారీ చేయకూడదని సూచించారు.మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.యూరియా అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతామని రైతులు అవసరం మేరకే ఎరువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రా మ వ్యవసాయ సహాయకులు పృథ్వి,పేరాయ పాలెం సర్పం చ్ రామకృష్ణ,నర్రా వీరయ్య, భీమని శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్క వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని భట్టిప్రోలు మండల రెవెన్యూ తహసిల్దారు ఎం శ్రీనివాసరావు అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని కుక్కల వెంకట శ్రీనమ్మ కు చెందిన షాపు నెంబర్ 1 నందు మంగళవారం కార్డుల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత సాంకేతికతతో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించబడ్డాయన్నారు.ఈ కార్డుల సహాయంతో రాష్ట్రంలోని ఎక్కడి నుండైనా రేషన్ పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి టి ఉదయ భాస్కరి,సి ఎస్ టి ఓ.ఓంకార్, డిప్యూటీ తహసీల్దారు శాంత లక్ష్మి,రెవెన్యూ కార్యాలయ జే ఏ శ్రీనివాసరావు,టిడిపి నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు,బి మల్లికార్జునరావు, ఆనంద్,వి వెంకట్రావు,జి లెనిన్,ఇంతియాజ్,టీ బాలాజీ, మండల పరిధిలోని డీలర్లు, లబ్ధిదారులు,ఈకార్యాలయ సిబ్బంది, మండల అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముురుగుకాలువల్లో పూడికలు తీయాలి: ఎంపిడివో

పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, ఆరోగ్య పరిమాణాలను అభివృద్ధి చేయడంలో సెక్రెటరీలదే ప్రముఖ పాత్రఅని మండలపరిషత్ అభివృద్ధి అధికారిని కే స్వరూపా రాణి అన్నారు. జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ మెజిస్ట్రేట్ వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సూచనలతో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె.స్వరూపరాణి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. రాంబాబు జంగిల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.వో. కె. స్వరూప రాణి మాట్లాడుతూ జంగిల్ క్లీనింగ్ చేసి మురుగు కాల్వలలో పూడికలు తీసి నిరంతరం మురుగనీరు పారుదల అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్



సంచులు, కొబ్బరి బోండాలు, ఇంటిలో వాడుకుల లేని వస్తువులు, మురుగు కాలువలో వేయరాదని ప్రజలకు సూచించారు. డెంగ్యూ వ్యాధిని నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాలలో బీచింగ్ సంచులు అధికంగాను, అందుబాటులో ఉండేలా ఆయా గ్రామాల సెక్రెటరీ తగు చర్యలు తీసుకోవాలన్నారు. పంగులూరు పంచాయతీ నందు వర్మి వర్మీ కంపోస్ట్ అధికముగా అందుబాటులో ఉన్నాయి. కావలసిన వారు కేజీ 10 రూపాయలు కు అమ్మబడునని సెక్రెటరీ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వై ఎం.పీ.డీ.వో కె సుమంత్, పంచాయతీ కార్యదర్శి బి. రాంబాబు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జీవరాశికి రక్షణ కవచమైన ఓజోన్ పొరను సంరక్షించాలి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజోన్ గుర్తును విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారన్నారు. జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు ఏర్పడిన రంధ్రం కారణంగా కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందన్నారు. 1957-2001 మధ్యకాలంలో దక్షిణార్ధగోళంలో ఓజోన్ పొర రంధ్రం సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని తెలిపినారు. అన్ని దేశాల ప్రభుత్వాలు మాంట్రియల్ ప్రొటోకాల్‌ను మరింత సమర్థంగా అమలుచేయాలని నిర్ణయించారు. ఓజోన్ పొరను పరిరక్షించడానికి అడవుల నరికివేతను పూర్తిగా నిలిపివేయడం, మొక్కలను పెంచడం, యంత్రాల నుంచి వినాశకర వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఫ్లయింగ్ టెన్నిస్ పోటీలకు భాష్యం విద్యార్థిని ఎంపిక



చీమకుర్తి, మేజర్ న్యూస్: స్థానిక చీమకుర్తి పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న రామిశెట్టి పల్లవి ప్రపంచస్థాయి ఫ్లయింగ్ టెన్నిస్ పోటీలకు అండర్ 19 భారత దేశపు బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈనెల 13, 14తేదీలలో జరిగిన 4వ సౌత్ జోన్ ఫ్లయింగ్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలవడం జరిగినది. ఇందులో అత్యున్నత ప్రదర్శన కనబరిచినటువంటి పల్లవిని డిసెంబర్ 21 నుండి 27 వరకు మలేషియాలో జరగబోయే ఇంటర్నేషనల్ ఫ్లయింగ్ టెన్నిస్ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ విజయానికి కారణమైన పి.ఈ.టీ సుబ్బారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### వాహనమిత్ర పథకం ద్వారా ఆటో కార్మికులకు రూ.25 వేలు ఇవ్వాలి




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం వలన ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల ఉపాధి దూరమైందని అన్నారు. ఆటోలకు బాడుగలేక లేక కార్మికులకు పస్తులతో గడపవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆటోలను ఫైనాన్సు ద్వారా తీసుకొని నెలనెలా కిస్తీలు కడుతున్నారని ప్రస్తుతం కిస్తీలు కట్టలేక కుటుంబాలు నిర్వహించుకోలేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే వాహన మిత్ర పథకం ద్వారా కార్మికులకు రూ. 25వేలు ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ పీ.రూబెన్, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.కె.ఎం బాషా, నారాయణరెడ్డి, కె.సాంబశివ, రాజు, అంకిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: విశ్వకర్మ జయంతి మహోత్సవాలను పంగులూరులో మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు సిహెచ్ రవిచంద్రచారి, పూసపాటి సాంబశివరావు ఆధ్వర్యంలో పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విశ్వకర్మ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కే. శివ చెన్నయ్య, మిడిదొడ్డి సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, జిల్లా నాయకులు రవిచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, రసాయనాలు తగిన మోతాదులో వాడితే ఫలితాలు




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని విజయనగర్ కాలనీ, ఈపురుపాలెం గ్రామంలోని మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిర్మలదేవి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మబిటియం జ్యోతి,విఎఎ జ్యోతి పాల్గొన్నారు.

## కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలి



చీరాల, మేజర్‌న్యూస్: ఏపీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం వద్ద పతాక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షులు ఏబీకే రెడ్డి, డిపో నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యుత్ బస్సులు పెద్ద సంఖ్యలో రాబోతున్నాయని ఈ బస్సులు ప్రైవేటు వ్యక్తులు నిర్వహించడానికి సిద్ధమవుతున్నారని అలా కాకుండా ఆర్టీసీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో రద్దీ కనుగుణంగా నూతన నియామకాలు చేయాలని కొత్త బస్సులు నడపాలని మెరుగైన టీమ్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ కార్యదర్శి ఏం.వసంతరావు మాట్లాడుతూ సిఐటియు అనుబంధ సంస్థ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావం తర్వాతనే అనేక ఐక్య ఉద్యమాలు ఆర్టీసీలో జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీలో ఎస్డిఎఫ్‌ని బలమైన సంఘంగా నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తులసిరావు రాంబాబు, రామ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, బాషా, భాస్కర్ రావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.కొండయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డిన్నర్ అప్‌రెడ్డి పాల్గొన్నారు.

## పూసపాడు హైస్కూల్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండలంలోని పూసపాడు ఎస్‌కెవిఎస్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2006-2007 మార్చి బ్యాచ్ సహకారంతో మంగళవారం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 40 లీటర్ల రెండు క్యాన్లు సరిపడా పిల్లలకు కూల్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడం జరిగినంది. ఈ ఫ్రిజ్‌ను స్కూల్ హిందీ మేడం వి.సుబ్బాయమ్మ చేతులు మీదగా ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థులు నల్లూరి తిరుపతి రాయుడు, యార్లగడ్డ రామక్రిష్ణ, పూసపాడు పూర్వ విద్యార్థులు నల్లూరి తిరుపతి రాయుడు, నవులూరి విజయదుర్గ, నిమ్మగడ్డ అలేఖ్య, గంట పద్మజశ్రీ, సూది సుస్మిత పాల్గొన్నారు.

## మండల స్థాయి ఆటపోటీలు ప్రారంభం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని చవిటి పాలెం గ్రామంలో మండల స్థాయిలో మండల్ 14, 17 సంవత్సరాల విద్యార్థులకు ఆటల పోటీలను ఎంఈఓ వీ కోటేశ్వరరావు మరియు దినేష్ కుమార్లు ప్రారంభించారు. నేషనల్ స్పోర్ట్స్, గేమ్స్ ఆధ్వర్యంలో ఈ ఆర్డర్ పోటీలు మండల స్థాయిలోని విద్యార్థులకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడుకొండలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ ఉపాధ్యాయ సిబ్బంది మండల పరిధిలోని పీఈటీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓజోన్ ఆకారంలో గొలుసుగా ఏర్పాడి ఓజోన్ ఆవశ్యకతను, ఓజోన్ పొర దెబ్బ తినడానికి గల కారణాలు రక్షించుకోవడానికి పలు మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంఘీక ఉపాద్యాయులు విద్యార్థులకు భూమ్మీద జీవాన్ని రక్షించే ఓజోన్ పొర క్షీణత వల్ల భూమిపై జీవం సాధ్యం కాదని, కాబట్టి దానిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 17వ తేది 33/11కెవి పి.నాయుడుపాలెం సబ్ స్టేషన్ వద్ద లైన్‌వర్క్ జరుగును. కావున ఉదయం 6.00గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు సబ్ స్టేషన్ పరిదిలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును.కావున పి.నాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిదిలో పినాయుడుపాలెం, పిఎం పాలెం బండ్లమూడి మంచికలపాడు చీమలమర్రి వై గుడిపాడు. టిగుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించగలరు. చీమకుర్తి, విద్యుత్ శాఖ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహన్‌రావు ప్రకటనలో తెలిపారు.

# స్వచ్ఛ సాగర్-సురక్షిత సాగర్‌లో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: సముద్ర సంపదను కాపాడుకోవడం, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పెద్దపట్టపు పాలెంలో నిర్వహించిన 'స్వచ్ఛ సాగర్, సురక్షిత సాగర్‌పై జరి గిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్యం కారణంగా సముద్ర జీవరాశుల మను గడకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల జీవనోపాధికి, తీరప్రాంత పర్యా వరణానికి పరిశుభ్రత అత్యంత కీలకమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యా వరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అం దులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. రామాయపట్నం పోర్టుతో ఈ ప్రాంత భవిష్యత్తు మారనుందని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రానున్న తరుణంలో మన తీరాన్ని పరిశు భ్రంగా,ఆకర్షణీయంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా



ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధిచెందుతుందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే అందరితో కలిసి స్వయంగా బీచ్‌లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించారు. ఈ కార్యక్ర మంలో మృత్యశాఖ ఏడీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం

**- కలెక్టర్ వి.వినోద్‌కుమార్**



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రతి రైతుకు సకాలంలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీ సెచే రైతు సేవ కేంద్రాల వివరాలు ముందుగానే రైతులకు తెలియజేయాలన్నారు. మంగళవారం జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఏసిఎస్ 27 కేంద్రాల ద్వారా 465.700 మెట్రిక్ టన్నుల యూరియాను 4236 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ చెప్పారు.



## డిజిపిని కలసిన ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వర్ మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాలో క్రైం రేట్, తదితర అంశాలను గురించి డీజీపీకి ఎస్పీ వివరించారు. జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నూతన ఎస్పీ ఉమామహేశ్వర్‌ని డీజీపీ ఆదేశించారు.



## సీఎం సమీక్షలో కలెక్టర్, ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశం జరిగింది. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శాఖల వారీగా వివిధ అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఇదే క్రమంలో బాపట్ల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు అంశాలపై సీఎం దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు.



## న్యాయవాదులకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగళవారం న్యాయవాదుల డే సందర్భంగా ప్రముఖ న్యాయవాదులు మేకల రామ్మూర్తిని , రత్న సింధుని, మంచి రాజు లీలావతిని, ఇడమకంటి మల్లికార్జున రెడ్డిని సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు అధ్యక్షులు లయన్ కెకె కంప్యూటర్స్ అధినేత వలేటి రవీంద్ర, కార్యదర్శి లయన్ అద్దంకి శ్రీనివాసరావు, కోశాధికారి లయన్ ప్రసన్న కుమార్ సభ్యులు లయన్ పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడలు నిర్వహణకు సన్నాహకం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఈ నెల 17న దోర్నాల మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీల ఎంపిక కమిషనర్, డీఈఓ ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" వారి ఆధ్వర్యంలో మండల స్థాయి 'స్కూల్ గేమ్స్' వివిధ క్రీడాంశముల నిర్వహణ కోసం - టోర్నమెంట్స్ కమ్ సెలక్షన్స్ అండర్ -14, అండర్ -17 క్యాటగిరి వారీగా బాల, బాలికలకు దోర్నాల మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 17,18వ తేదీలలో జరుపుకొనుటకు మండలంలోని వివిధ పాఠశాలల పిడి, హెచ్‌ఎం ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, తేదీలను ఖరారు చేసి, వేదికగా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎన్నుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ (మండల ఎస్.జి.ఎఫ్ - కోఆర్డినేటర్), హెచ్.రామా నాయక్ తెలిపారు. ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడల నిర్వహణ కోసం క్రీడా మైదానమును డోజర్‌తో చదును చేసి, ముస్తాబు చేశారు. స్కూల్ గేమ్స్ ఈ నెల 17తేదీన అథ్లెటిక్స్ ఈవెంట్స్ అండర్ 14,17 బాల బాలికలకు ఉదయం 9 గంటలకు ప్రారంభించబడును, 18న



అండర్ 14,17 బాల బాలికలకు గేమ్స్ నిర్వహించబడును, మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనె ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పక చేసి ఉండాలి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్, మండల పరిధిలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, జడ్పీహెచ్ఎస్ ఆర్.సి.కోట హెచ్.ఎం - పి.మొహంతు నాయక్ , జడ్పీహెచ్ఎస్ - బొమ్మలాపురం హెచ్.ఎం. ఝాన్సీ లక్ష్మి బాయి, జెడ్. పి.హెచ్.ఎస్.చిన్న దోర్నాల - హెచ్.ఎం. కోటేశ్వరావు, వ్యాయామోపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, సిద్దు, తులసీ నాయక్, అపర్ణ, కె.బాబు, సరస్వతి బాయి పాల్గొన్నారు.



## పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గిద్దలూరులోని శాప్ టెన్నిస్ స్టేడియం నందు అండర్-14 అండర్ -17 బాల, బాలికలకు పోటీలు, ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎన్.అశ్విని కుమార్, పోలా నాగభూషణ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధేశ్వర శర్మ, టోర్నమెంట్ ఇంచార్జి గుర్రం శోభన్ బాబు గిద్దలూరు మండల స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ స్వర్ణ శ్రీనివాసరెడ్డి,ఫిజికల్ డైరెక్టర్‌లు జి.స్వర్ణలత, ఎం.ధనలక్ష్మి, జగజ్జీవన్ కుమార్, ప్రకాశం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.మోహన్ రెడ్డి ,గిద్దలూరు టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు త్రిమూర్తి రెడ్డి, బాషా, గంజి శేఖర్, గిద్దలూరు టెన్నిస్ స్టేడియం కోచ్ మురళి, వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమన్వయంగా పంచాయతీ అభివృద్ధికి కృషి

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలోని నాయకులు పెద్దలు సలహాలు సూచనలు తీసుకుని సమిష్టికృషితో సమన్వయంగా పంచాయతీ అభివృద్ధికి కృషిచేద్దామని పంచాయతీ ప్రముఖులు పలువురు అన్నారు. మంగళవారం కోవిలంపాడు గ్రామపంచాయతీ సమావేశం అదేవిధంగా గ్రామసభ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లావణ్యకుమార్ ఎజెండా వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని కోవిలంపాడు, శీలంవారిపల్లె, మిట్టపాలెం గ్రామాలకు సంభందించిన పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మిట్టపాలెం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు అదేవిధంగా పంచాయతీ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేపట్టాలని స్మశానవాటికలకు స్థలాన్ని కేటాయించాలని వీధిలైట్లులేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈసందర్భంగా పలువురు



మాట్లాడుతూ పంచాయతీ నందు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కలిసికట్టుగా సమన్వయంగా చర్చించి కృషిచేద్దామని అదేవిధంగా పంచాయతీ నందు చేపట్టవలసిన పనులను ప్రణాళికాబద్దంగా చేసుకుని పంచాయతీని ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డుమెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## కారణజన్ముడు డాక్టర్ కోడెల

**- గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సేవలో చిత్తశుద్ధి పల్నాడు అభివృద్ధి పట్ల ఆయన అంకితభావం స్ఫూర్తి దాయకమని, పల్నాడు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన కారణజన్ముడు డాక్టర్ కోడెల శివప్రసాద్ అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పల్నాడు రాజకీయాలను ఒంటి చేత్తో శాసించిన మేటి రాజకీయ నాయకుడు, నరసరావుపేట అభివృద్ధి ప్రదాత, కోటప్పకొండ ని చూస్తే మొట్ట మొదటిగా గుర్తు వచ్చే నాయకుడు నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్ పల్నాటి పులి డా.కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి డాక్టర్ లక్ష్మి ఘన నివాళులర్పించారు.

## ప్రమాద బీమా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో బాపట్ల పట్టణం 6వ వార్డుకి చెందిన షేక్ సుభాని,బాపట్ల పట్టణం యాదవపాలెం కి చెందిన పేర్లి శివయ్య , బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన మల్లంపాటి అప్పారావు ,బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన రావిపూడి సురేష్ బాబ , బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామానికి చెందిన దానియేలు ప్రసాద్, ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాలకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు 5 లక్షల రూపాయల తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా చెక్కులను అందజేశారు.



# కూటమి పాలనతో ప్రగతిబాట

## 35 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక: ఎమ్మెల్యే ఇంటూరి





ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు స్పష్టం చేశారు. మండలంలో చాకిచర్ల, పెదపట్టపుపాలెం గ్రామా ల్లో 45 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన, పెద్దపట్టపుపాలెంలో నూతనంగా నిర్మిం చిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే మంగళ వారం ప్రారంభించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పా ర్టీలో చేరాయి.పాత,కొత్త నాయకులు కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్ర ఖజానాను సొంత వారికి ధారాదత్తం చేసి, పరిపాలన వ్యవ స్థను గాలికి వదిలేశారని విమర్శి ంచారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి సారథ్యంలోని కూటమి ప్రభు త్వం ప్రజల అవసరాలను గుర్తించి సుపరిపాలన అందిస్తుందని భరోసా ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపట్టపుపాలెం ప్రజలు తనపై నమ్మకంతో మంచి మెజార్టీతో గెలిపించారని వారి ఆ కాంక్షలకు అనుగుణంగా గ్రామంలో ఏ అభివృద్ధి సమ స్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, ఎన్.టి. రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే కు గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో తహశీల్దార్ టి.శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున, తూపిలి రమేష్, పార్టీ నాయకులు సుదర్శి శీను, ఎందేటి శ్రీను, మిరియం భాస్కర్, సాంబయ్య వెంకటేశ్వర్లు, తాటితోట రవి,పున్నే పల్లి రవి,తోట కోటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, మిరియం వెంకటేశ్వర్లు, తోట భాగ్యం,ఆవుల వాసు,ఆవులరామ్మూర్తి, పి.రామ్మూర్తి, బ్రహ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, ప్రసాద్, అప్పాడి నాగరాజు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్పీ




**సూర్య ప్రతినిధి బాపట్ల:**

గంజాయి, ఇతర మత్తు పదార్థాల క్రయ విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, వాటిని జిల్లాలో పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈగల్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో భాగంగా మంగళవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఎన్‌డిపియస్ చట్టాలు, వాటి అమలు విధానాలపై జిల్లాలోని పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ కళాశాలలను అడ్డాగా చేసుకొని గంజాయి ఇతర మత్తు పదార్థాల అమ్మ కాలు జరిపితే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. వీటి పట్ల ప్రజలకు ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్బి ఇన్స్పెక్టర్‌లు జి.నారాయణ, ఎం.రాంబాబు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస రావు, ఈగల్ సెల్ ఇన్స్పెక్టర్ జీ.రవి కుమార్‌లు ఎన్‌డిపియస్ చట్టాలు, వాటి అమలు విధానాలపై జిల్లాలోని ఎస్సైలకు, పోలీస్ స్టేషన్‌లలో రైటర్, కంప్యూటర్ ఆపరేటర్‌లుగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అధికారులకు చట్టపరమైన విధానాలు, ప్రొసీజర్లపై క్లాసులు నిర్వహించడమే కాకుండా, ప్రాక్టికల్ డెమో ద్వారా కూడా పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 100 మంది పోలీసు సిబ్బందికి ఎన్‌డిపియస్ చట్టాల అమలులో సమగ్ర పరిజ్ఞానం పెంపొందించడం జరిగింది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్విస్‌లో సిఎస్ఈ, ఈఈఈ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ ఈ, ఈఈఈ విద్యార్థలకు ఆయా అంశాలపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాఠాల ద్వారా నేర్చుకునే విషయాలతో పాటు మరింత నైపుణ్యం పొందెందుకు వర్క్‌షాప్‌లు, గెస్ట్‌లెక్చర్లు ఎంతగానో ఉపయోగపడతా యని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి అన్నారు. సదరు అంశాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమా లను కళాశాలలో ఏర్పాటు చేస్తుంటామని అన్నారు. సీఎస్ ఈ విద్యార్థులకు ఎల్ఈఎక్స్, ఆర్ఈజీఎక్స్ ఇంజిన్లను ఉపయోగించి టెక్ట్స్ ఎలా సర్చ్ చేయాలి అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు తెలియజేశారు. ఆర్జేయూకేటీ కడపకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ పెనుగొండ రవికుమార్ విద్యార్థులకు సదరు అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎన్. శ్రీను, ఆర్ మానస పర్యవేక్షించారు.

## ముగిసిన ఒంగోలు జనసేన కార్పొరేటర్ల గుజరాత్ పుణ్యక్షేత్రాల యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్ల గుజరాత్ పుణ్యక్షేత్రాల యాత్ర మంగళవారంతో ముగిసింది. 15మంది జనసేన కార్పొరేటర్లు వారి కుటుంబ సభ్యులతో కలిసి గుజరాత్ పుణ్యక్షేత్రాల పర్యటనకు వెళ్లారు. తొలిరోజు బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు కార్పొరేటర్లు తో కలిసి ఎంతో ప్రసిద్ధి గాయించిన పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. వారం రోజుల పాటు సాగిన ఈయాత్రలో గుజరాత్‌లోని ఎన్నో విశేషమైన, పురాత నమైన దేవాలయాలను సందర్శించారు. దేవతామూర్తులను దర్శించుకొన్నారు. చివరి రోజు గుజరాత్‌లోని నర్మదా నది తీరంలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించారు. మంగళవారంతో గుజరాత్ పుణ్యక్షేత్రాల యాత్ర ముగియడంలో కార్పొరేటర్లు ఇంటికి ప్రయణం అయ్యారు. వారం రోజుల పాటు జరిగిన ఈ పుణ్యక్షేత్రాల యాత్ర జీవితంలో మరిచిపోలేనిదని కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు వారి అనుభూతులను పంచుకున్నారు.

## జిల్లాస్థాయి ఫుట్‌బాల్‌కు కొత్తపట్నం విద్యార్థులు ఎంపిక

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయి ఫుట్బాల్ పోటీలకు కొత్తపట్నం విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 15న ఒంగోలులోని డిఆర్ఆర్ఎంఎం స్కూల్ నందు నిర్వహించిన అండర్ 14 అండర్ 17 పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి జరిగే పోటీలలో జిల్లా తరఫున మంచి ప్రతిభ కనబరిచి కొత్తపట్నం కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అండర్ 14 కు ఎంపికైన విద్యార్థులు కే. వాసు, కే.గౌతమ్, కే. జయశ్రీ కే. వినీత. అండర్ 17కు పి. యామిని ఎం.స్మైలీ గ్రేస్, వి.ఆదినారాయణ ఎంపికయ్యారు. ఇక్కడ కారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ డి. సాయి కిషోర్ బి భానుప్రతాప్, ఎస్‌కే ఫయాజ్ డెన్‌సన్,స్టాఫ్ సెక్రటరీ హరిబాబు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి సత్యకుమార్ పుట్టినరోజు వేడుకలు





ఒంగోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఒంగోలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బాలాజీ నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో జి.యం.ఆర్ పాలిటెక్నిక్ మదనపల్లి ఓల్డ్‌స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వ ర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ – కో కన్వీనర్ డాక్టర్ నిడ మానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. సత్యకుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని

### ఉచిత వైద్యశిబిరం, ముఖ్యఅతిథిగా సూర్యకల్యాణ్ చక్రవర్తి

ప్రారంభించిన సూర్య కల్యాణ్ చక్రవర్తి కేక్‌కట్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యకుమార్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజా సేవలో ముందుకు వెళ్లాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరు కుంటున్నట్లు చెప్పారు. జి.యం.ఆర్ పాలిటెక్నిక్ మదనపల్లి ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రమేష్, జిల్లా కన్వీనర్ డాక్టర్ కే.చంద్రశేఖర్, ఎన్ చంద్రశేఖర్ ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఒంగోలు శ్రీరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ చేపల వంశీకృష్ణ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు అమరసింహం, గరికపాటి వంశీకృష్ణ, స్కూల్ హెడ్ మాస్టర్ లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు వినియోగించుకున్న పేదలు మంత్రి సత్యకుమార్‌కి తమ ఆశీస్సులు అందజేశారు. నిర్వాహకులకు, బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య www.suryaa.com



## వైదిపాడులో ఎస్.జి.ఎఫ్ క్రీడలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో జరగవలసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ వైదిపాడులో నిర్వహించనున్నట్లు పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జరిగిన వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ల సమావేశంలో అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులను వర్చువల్ మీటింగ్లో సంప్రదించి ఎస్‌జిఎఫ్ క్రీడలు ఏనుగుల దిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18, 19తారీకులలో నిర్వహించనున్నట్లు నిర్ణయించడం జరిగింది. క్రీడలు నిర్వహించుటకు ముందుకు వచ్చిన ఏనుగుల దిన్నె పాడు ప్రధానోపాధ్యాయుడు షేక్ అహమ్మద్‌ను ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అభినందించారు. క్రీడలు స్పోర్ట్స్, గేమ్స్ పేరిట రెండు విభాగాలుగా జరుగుతాయని, ఈ క్రీడల్లో మండలంలోని 11 ఉన్నత పాఠశాల నుండి అర్హత గల విద్యార్థులను పాల్గొనేటట్లు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడల మండల కోఆర్డినేటర్, వైదిపాడు, పిడీ చంద్రయ్య, స్థానికవరం, గొబ్బూరు, బీ.చర్లోపల్లి ఉన్నత పాఠశాలల పిడిలు శ్రీనివాసులు, మంత్రుల నాయక్, దేవి బాయిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ యాదవ బజార్ నందు 8వ తరగతి చదువుతున్న 15మంది విద్యార్థిని విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టరు సిబ్బంది పాల్గొనడం జరిగింది గవర్నమెంట్ స్కాలర్షిప్ కోసం ఎంట్రన్స్ టెస్ట్ మెటీరియల్. ఎన్.ఎం.ఎం.ఎస్ 15 మందికి ఉచితంగా సప్లై చేశారు. ఈ మెటీరియల్ ద్వారా బాగా చదువుకొని గవర్నమెంట్ ద్వారా మెరిట్ స్కాలర్షిప్ సంవత్సరానికి 12,000, పొందే అవకాశం ఉన్నది. ఈ సందర్భంగా ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు యన్ .కాశింవలి టీచర్ మాట్లాడుతూ పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివినట్లయితే మంచి ఫలితాలు సాధిస్తారని తెలియజేస్తారు ప్రతి ఒక్కరూ పోటీ తత్వంతో చదివి మంచి మార్కులుతో పాస్ కావాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్ స్కూల్. హెడ్మాస్టర్ గౌస్ బాషా, నారాయణ, బాల వెంకటేశ్వర్లు, ఎస్ రంగస్వామి, జి.రమేష్, డి.లక్ష్మయ్య, జి.అరుణ కుమారి, బి.లీలావతి, ఎస్కే అబ్దుల్ వహీద్, ఈ.కరుణాదేవి, బి.ఉషారాణి, ఎం.గోహార్, కె.అరుణకుమారి, జగజ్జీవన్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో 22 నుంచి దసరా ఉత్సవాలు

**మొదటి పేజీ తరువాయి** షోడశహరతులు వుంటాయని తెలిపారు. గురువారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకరణ, రాత్రికి వాసవి అమ్మవారు చెరుకు గడలతో అలంకారం తో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని,శ్రీ శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విజయదశమి రాత్రికి శమీ పూజ, ఆయుధ పూజ జరుగునని నిర్వాహకులు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రతి రోజు ఉదయం శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీచక్ర నవావరణ అర్చన, పంచామృత అభిషేకాలు సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, కుంకుమ పూజలు విశేష కైంకర్యాలు పూజలు, ఉభయ దాతల పూజలు,తీర్థ ప్రసాదాలు,శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం వాహన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం శ్రీవారి ఆలయ అర్చకులు టి.వెంకట కుమారాచార్యులు, నిర్వాహకులు కోరారు.

# రాష్ట్రస్థాయి గట్కా క్రీడా పోటీల్లో పేస్ విద్యార్థికి బంగారు పతకం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సివిల్ విభాగం చదువుతున్న ఎస్‌కె ఫాతిమా స్టేట్ లెవెల్ గట్కా క్రీడా ఛాంపియన్షిప్ పోటీలు ఈనెల 13, 14వ తేదీల్లో కృష్ణాజిల్లాలో విజయవాడ దగ్గర లాయోలా ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 40మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు అందులో సింగిల్ సొట్టి విభాగంలో ఎస్‌కె ఫాతిమా అద్భుతమైన ప్రతిభను కనపరిచి ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈసందర్భంగా కళాశాలలో ఫాతిమాకు అభినందన సభను ఏర్పాటుచేశారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించిన విద్యార్థిని అభినందించి కొనియాడారు. ఇలాంటి పథకాలు మరెన్నో సాధించి జాతీయ స్థాయిలో కూడా పతకం సాధించి మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేశారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.వి.కె మూర్తి, డీన్ ఆఫ్ ఆకాడమిక్స్ డా.సి.వి సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్ డా. ఆర్.వీరాంజినేయులు, కళాశాల ఏ.ఓ.ఎం రమణబాబు, డీన్ ఆఫ్ ప్లేస్మేంట్స్, కె. రూపాకేశ్, సి.యస్.సి విభాగతిపతి గిరిబాబు, కోచ్ జ్యోష్న దేవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పాల్గొని సభను విజయవంతం చేశారు.




## నల్ల బర్లీ పొగాకు సాగు పై అవగాహన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు నల్ల బర్లీ పొగాకు సాగుచేయవద్దని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని బొద్దికూరపాడు, వెలుగువారి పాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదు రావు అధ్యక్షతన నల్ల బర్లీ పొగాకు సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు సాగును నిషేధించిందన్నారు. జీవో నంబర్ ఆర్టీ 740 నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు నర్సరీలను కూడా నిషేధించిందని, రబీ సీజన్ లో నల్ల బర్లీ పొగాకు సాగుచేయవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి ప్రసాదు రెడ్డి, ఎంపీటీసీ బాల కోటయ్య, వీఆర్వో టీ. చిన్న కృష్ణ, వీఏఏ ఆదినారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ పై పీడీల సమావేశం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో స్కూల్ గేమ్స్‌లో భాగంగా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఆటల పోటీల నిర్వహణకు ఎంఈఓలు జీ.సుబ్బయ్య, సుధాకర్ రావు అధ్యక్షతన స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో పాఠశాలల పీడీలు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలని, పండుగ వాతావరణంలో క్రీడలు నిర్వ హించాలని సూచించారు. మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19వ తేదీన వివిధ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని తెలిపారు.అండర్ -14,అండర్-19 విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించ, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు వైఎస్సార్ కే ప్రసాదు, మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఎస్.రవి ప్రసాద్ రెడ్డి, పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



విట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని భవనం వారి పాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మోదుగుల శివ నాగేశ్వరి సచివాలయం సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ ప్రజలకు అందజేశారు.

## సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ 7వ వార్షికోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఏడవ వార్షికోత్సవం ఒంగోలు కర్నూల్ రోడ్‌లోని సూర్య శ్రీట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ దివ్యంగుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ సరిగా ఏడు సంవత్సరాల క్రితం ఇదే రోజు ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ సహకారంతో కేవలం పదిమంది దివ్యాంగుల పిల్లలతో ఆయన చేతుల మీదగా ఏర్పడిన సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ నేడు అంచెలు అంచెలుగా ఎదిగి ఎందరో దివ్యాంగులకు అభాగ్యులకి ఆశ్రమం కల్పిస్తుందన్నారు. మా ట్రస్ట్ కార్యక్రమాలకు నిస్వార్థ సహకారాన్ని అందిస్తున్న దాతలకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు, ట్రస్ట్ చైర్పర్సన్ షేక్ షహనాజ్‌తో పాటు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో పిఆర్సి కమిటీని నియమించాలి : కిరణ్ కుమార్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' చర్చా కార్యక్రమం మంగళవారం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేల్లూరు కాలనీ నందు గల పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో పిఆర్సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పే అండ్ అకౌంట్స్‌శాఖ ఉద్యోగులు నరసింహారావు, రమేష్, వెంకటేశ్వరరావు, భాష, సురేష్, మల్లిక, రాజేశ్వరి, కల్పన, శోభ మాలిని, అనిత, మణి నాగలక్ష్మి, తేజస్విని తదితరులతో పాటు ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు శ్రీనివాసులు. జల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి



**మొదటి పేజీ తరువాయి** పనితీరు, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దాని కోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు పట్ల ఉన్న అపోహలను తొలగించాలని ప్రతి ఒక్కరికి స్మార్ట్ మీటర్ ఆవశ్యకతను తెలియజేస్తూ మారుతున్న సమాజంలో స్మార్ట్ మీటర్ వల్ల కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. పిఎం కుసుమ్ పథకం అమలు కోసం కావాల్సిన భూములను సేకరణ త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, ఎస్.ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మహమ్మద్ అఫ్జల్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగపడుతుందని మండల టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్ అన్నారు. నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు మంగళవారం కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం పాత రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులను క్యూఆర్ కోడ్ తో రూపొందించడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాలు వస్తాయని తెలిపారు. లబ్ధిదారులు డీలర్ల వద్ద రేషన్ తీసుకున్న వెంటనే ఆల్ లైన్‌లో నమోదవుతుందని తెలిపారు. ఎవరెవరు రేషన్ తీసుకుంటున్నారు, ఎక్కడ తీసుకుంటున్నారు అనే విషయాలు వెంటనే తెలిసిపోతాయన్నారు. స్మార్ట్ కార్డుల వల్ల ఎవరికి సరుకులు ఇస్తున్నామని విషయంతో పాటు, లబ్ధిదారులు ఎక్కడైనా రైస్ తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. స్మార్ట్ కార్డులు తీసుకున్నవారు తమ దగ్గర ఉన్న స్మార్ట్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఫోన్‌లో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాసిం, గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, పంచాయతీ కార్యదర్శి సుజాత, వీఆర్వో అరుణ, రేషన్ డీలర్లు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఉల్లాల్‌పై వాలంటీర్లకు శిక్షణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం ఉల్లాస్ ఉద్దేశమని ఎపిఎమ్ పెద్ద సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఎపిఎమ్ పెద్ద సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉల్లాస్ కు చెందిన వాలంటీర్ టీచర్లతో పాటు, సీసీలకు ఒక రోజు శిక్షణ తరగతులు ప్రారంభించి, వాలంటీర్లు ఉల్లాల్-అక్షర ఆంధ్రాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్ మాట్లాడుతూ వయోజన విద్యా సామాజిక బాధ్యతగా భావించి, చిత్త శుద్ధితో అమలుపరిచి, నిరక్షరాస్యత నిర్మూలించి, మండలంలో నూరు శాతం అక్షరాస్యతను సాధించడానికి కృషి చేయ్యాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ పెద సుబ్బారావు, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఎరువుల కొరత లేదు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులకు ఎరువులు కొరతలేదని మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పొందూరు, ఎం.నిడమనూరు గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రాబోవు సీజన్లో సాగు చేయబోవు సెనగ పంట రకాలు గురించి, విత్తన శుద్ధి ద్వారా ఎండు తెగులు నివారణ ఎలా చేసుకోవచ్చిని తెలిపారు. రైతులకు ఎరువుల కొరత లేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ

ఉత్తర్వులు అనుసరించి నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధింపబడిందని సంబంధిత రైతులు గమనించాలని తెలిపారు. తెల్ల బర్లీ పొగాకు సాగు చేయాలనుకునే రైతులు తప్పనిసరిగా ఆయా కంపెనీల ప్రతినిధులతో వ్రాతపూర్వకంగా వారు మీ ఉత్పత్తులను కొనుగోలు చేయుటకు హామీ ఇచ్చిన తరువాతనే సాగు చేసుకోవాలని తెలిపారు. అనంతరం క్షేత్ర సందర్శనలో గుమ్మడి పంటను పరిశీలించి పంటలో బూడిద తెగులు నివారణకు అవసరమైన సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, పొందూరు నిడమనూరు గ్రామ సహాయకులు భరత్, భాస్కర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటరావు, శృతి, రైతులు పాల్గొన్నారు.

# నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారిపల్లి, మంగళకుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి పి.జ్యోష్ణదేవి నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నల్లబెర్లి పొగాకు సాగు చేపట్ట వద్దని రైతులకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 740 ద్వారా గ్రామాలలో రైతులు ఎటువంటి నల్లబర్లి పొగాకు సాగు చేపట్టవద్దని ఆదేశించి ఉన్నారు. ప్రభుత్వం వారి ఆదేశాలకు వ్యతిరేకంగా నల్లబర్లీ సాగుచేసిన రైతుల పొలాలను ఈ క్రాపు చేయలేమని స్పష్టంగా తెలిపారు. తెల్లబర్లీ పొగాకుసాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీల వద్ద నుండి అగ్రిమెంట్లు తీసుకోవాల్సిందిగా సూచించారు. రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద యూరియా నిల్వలు ఉన్నందున రైతులు యూరియా కొరకు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. యూరియాకు బదులుగా నానో యూరియాని రైతులు పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, వివిఎ వెంకటేశ్వర్ల రెడ్డి, తాడివారిపల్లి, మంగళకుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ పేద ముస్లింల కోసం నాటి దాతలు తమ ఆస్తులను వక్ఫ్ చేశారని, అట్టి ఆస్తులు అమ్మిన, కొన్న నేరమేనని అలాంటి పటిష్ట చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. వైసీపీ పార్లమెంటులో బిల్లుకు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వడంతో పాటు, సుప్రీంకోర్టు లో సైతం వక్ఫ్ బిల్లును వైసీపీ సవాల్ చేసిందని ఆయన గుర్తు చేశారు. మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ సర్కార్ ఈ వక్ఫ్ కొత్త చట్టం తీసుకువస్తే వాటికి టీడీపీ, జనసేన మద్దతు తెలిపి సుప్రీం కోర్ట్ తీర్పుతో అభాసు పాలయ్యారని ఎద్దేవా చేశారు. సవరణలతో కూడిన ఈ కొత్త వక్ఫ్ చట్టంలోని పలు అంశాలపై దేశ వ్యాప్తంగా ముస్లింలు అభ్యంతరం తెలిపిన వాటినే సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టిందని ఆయన గుర్తుచేశారు.

# కట్టుకున్న భార్యపై భర్త కర్కశత్వం

◆ కట్టేసి, కొట్టి పైశాచికానందం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా, తర్లుపాడు మండలం, కలుజ్వలపాడు గ్రామంలో మానవత్వం సిగ్గుపడే దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యను కట్టేసి, విచక్షణారహితంగా కొడుతూ ఓ భర్తపైశాచికఆనందంపొందుతున్నాడు. ముగ్గురు పిల్లల తల్లి అని కూడా చూడకుండా ఆమెపై అమానుషంగా ప్రవర్తిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే...కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన జి.బాలాజీకి, జి. భాగ్యలక్ష్మీకి వివాహమై ముగ్గురు సంతానం. కొంతకాలంగాబాలాజీ భార్యాబిడ్డలను వదిలేసి, వేరే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. అప్పటినుండి పిల్లల బాగోగులు, భార్య యోగక్షేమాలను పూర్తిగా గాలికివదిలేశాడు. భర్తవదిలేయడంతో దిక్కుతోచని స్థితిలో పడిన భాగ్యలక్ష్మి, తన ముగ్గురు పిల్లలను పోషించుకోవడానికి గ్రామం లోనే గేదెలు కాస్తూ, సమీపంలోని హోటళ్లలో పని చేస్తూ జీవనం సాగిస్తోంది. అయితే, గ్రామానికి వచ్చినప్పుడల్లా బాలాజీ, భార్య భాగ్యలక్ష్మిపై దాడికి పాల్పడుతున్నాడు. ఆమెను శారీరకంగా హింసిస్తున్నాడు.ఇటీవలమళ్ళీ గ్రామానికి వచ్చిన బాలాజీ, భాగ్యలక్ష్మిని తీవ్రంగా కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆమెను కట్టేసి, కర్రతో విచక్షణారహితంగా దాడి చేస్తూ తన పైశాచికత్వాన్ని ప్రదర్శించాడు. అతని దాడిలో భాగ్యలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. నిస్సహాయురాలైన ఆమె ఆర్తనాదాలు స్థానికులను కదిలించాయి.పిల్లల భవిష్యత్తు కోసం ఒంటరిగా పోరాడుతున్న ఓ మహిళపై జరుగుతున్న ఈ దాడిని గ్రామస్తులు తీవ్రంగాఖండిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జి. బాలాజీపై కఠిన చర్యలుతీసుకోవాలని, భాగ్యలక్ష్మికి, ఆమె ముగ్గురు పిల్లలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మహిళా సంఘాలు కూడా ఈ ఘటనపై స్పందించి, బాధితురాలికి అండగా నిలవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పారదర్శకంగా ప్రజాసమస్యల పరిష్కారం: చీరాల ఆర్డీవో

అద్దంకి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యల్ని ప్రత్యేక డ్రైవ్ తో పారదర్శకంగా పరిష్కరించినట్లు చీరాల ఆర్డీవో టి చంద్రశేఖరనాయుడు తెలిపారు. అద్దంకి ఎం.పీ.డీ వో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మొత్తం 47 అర్జీలు పరిశీలనకు వచ్చాయి. వ్యక్తిగతమైన సమస్యల పరిష్కారం. ఇరువురి అనుమతి మేరకు మాత్రమే పరిష్కరించడం సాధ్యపడుతుందని వెల్లడించారు. అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జే పంగులూరు, కొరిశపాడు. మండలాల తహసీల్దార్లు, వీఆర్వోలు, సిబ్బంది హాజరయ్యారు. 42 అర్జీలను మంగళవారం పరిష్కరించగా, సరైన పత్రాలు సరిగ్గా లేవనే కారణంగా ఐదు అర్జీలను శనివారం నాటికి వాయిదా వేసినట్లు ఆర్.డి.వో చెప్పారు. ముందుగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి,లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల వద్ద చీరాల ఆర్.డి.వో చంద్రశేఖరనాయుడు, అద్దంకి తహసీల్దార్ జి. శ్రీచరణ్ ప్రత్యేక పూజలు చేశారు.



## రోడ్డు ప్యాచ్ వర్క్ చేసిన కాంట్రాక్టర్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంనుండిమార్కాపురం ప్రధాన రహదారిలో గల గుంతలను ప్రభుత్వం మార్కాపురంరోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న మార్కాపురం నుండి సీతానాగుల వరం గ్రామం వరకు ప్రభుత్వం ఆదేశాల మేర టెండర్ ద్వారా రోడ్డు మరమ్మత్తులు చేయగా, సీతానాగుల వరం గ్రామం నుండి తర్లుపాడు గ్రామం వరకు గల రోడ్డు కంభం రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉండగా పలువురు కాంట్రాక్టర్‌ని రిక్వెస్ట్ చేయగా సహృదయం తో స్పందించి ప్రజల ఇబ్బందిని గ్రహించి ఉచితంగా కాంట్రాక్టర్ ప్యాచ్ వర్క్‌తో పనులు చేశారు ప్రజలు వాహనదారులు కాంట్రాక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పాలేటిపాడు సచివాలయంలో నలుగురు శాఖలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు సచివాలయంలో పంచాయతీ కార్యదర్శితో పాటు అగ్రికల్చర్ వెటర్నరీ డిజిటల్ ఆపరేటర్ మినహా మిగిలిన సచివాలయం సిబ్బంది లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. అయితే పీఎం కిసాన్ నిధులు రాలేదని ప్రజలు అగ్రికల్చర్ శాఖ అధికారిని రైతులు మొరపెట్టుకున్నారు. గుండెపునేని విజయలక్ష్మి తన పొలం ఆన్లైన్ విషయంపై సచివాలయం వస్తే విఆర్ఓ అందుబాటు లేకపోవడంతో నిరాశ చెంది వెనక తిరిగి వెళ్లారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి సుజాతను వివరణ త్వరగా వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీస్ ఒంగోలులో ట్రైనింగ్ క్లాస్‌కి వెళ్ళినట్లు ఆమె సమాధానం ఇచ్చారు. వీఆర్వో కామేపల్లి గ్రామంకు ఇంచార్జ్ వెళ్లినట్లు సమాచారం అందించారు.అయితే గుండెపునేని విజయలక్ష్మి తన పొలం విషయంపై పంచాయతీ కార్యదర్శిని మొరపెట్టుకుంది విఆర్ఓ లేకపోవడం తో రేపు ఎల్లుండి వస్తే కచ్చితంగా చెబుతామని ఆమెను భరోసా కల్పించారు.

## స్వామి మిత్ర సర్వే సందర్శించిన ఇన్చార్జి ఎంపీడీవో



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పంగులూరి వారి పాలెం గ్రామంలో స్వామి మిత్ర సర్వేను మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమం వేగవంతం చేయాలని ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి పేర్కొన్నారు. అనంతరం చింతలపాలెం సచివాలయం కేంద్రం సందర్శించారు.

'రైతు నేస్తం' సుధాకర్‌చౌదరికి

# అరుదైన గౌరవం

**క్రిభ్కో చైర్మన్‌గా తెలుగు వ్యాపారవేత్త సుధాకర్‌చౌదరి**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: వ్యూహాత్మకత, పారదర్శకత, నమ్మకం, నిజాయితీ,నాయకత్వ లక్షణాలు కలిగిన ప్రముఖ తెలుగు వ్యాపారవేత్త వల్లభనేని సుధాకర్ చౌదరి క్రిభ్కో (క్రిషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్) నూతన ఛైర్మన్ గా అరుదైన గౌరవం లభించిందని,క్రిభ్కో చైర్మన్ గా ఎన్నికైన సుధాకర్ చౌదరికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రముఖ వ్యాపారవేత్త గా విజయవాడకు చెందిన సుధాకర్ చౌదరి ప్రత్యేక స్థానాన్ని సాధించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. 1978-1986లో విజయవాడ ఎస్-ఎస్ఎం పబ్లిక్ స్కూల్లో విద్యను పూర్తి చేసి, బాబుజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ (1989-1993) నుంచి ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ టెక్నాలజీస్లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ పట్టా పొందారన్నారు. అత్యున్నత స్థానమే లక్ష్యంగా నిజాయితీ ,నిబద్ధత, జవాబుదారితనంతో విజయాల దిశగా అడుగులు వేశారని పేర్కొన్నారు. మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాపకుడిగా, మేనేజింగ్ డైరెక్టర్ గా భారత దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన వస్త్ర తయారీ పరిశ్రమగా ఎదిగిందని చెప్పారు. వస్త్ర పరిశ్రమ, సహకార రంగాలలో ఆయనకు మంచి గుర్తింపు పొందారని అన్నారు .సుధాకర్ చౌదరి 2020 నుంచి క్రిభ్కో రసాయన ఎరువుల ఉత్పత్తి సంస్థకు డైరెక్టర్ గా, ఎగ్జిక్యూటివ్ కమిటీ అండ్ ఆడిట్ కమిటీ సభ్యుడు గా ఉన్నారు. నిజాయితీ, కృషి పట్టుదల, కఠోర శ్రమ, రైతు సంక్షేమం అభివృద్ధి కోసం కృషి అహర్నిశలు శ్రమించిన రైతు నేస్తానికి అత్యున్నత స్థానం అభినందనీయమన్నారు. ఎరువులు వ్యవసాయ రంగాలను బలోపేతం చేయడంలో సుధాకర్ చౌదరికి అపార అనుభవం ఉందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలు చైర్మన్గా వల్లభనేని సుధాకర్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ ఎన్నికవ్వడం శుభపరిణామన్నారు.



# ఘనంగా సిలార్ జన్మదిన వేడుక

## కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిలార్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలుగుదేశం పార్టీ మైనార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక బి.కె అపార్ట్మెంట్లో గల ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ వారి క్యాంపు కార్యాలయంలో సిలార్ పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే కట్ చేసి తినిపించారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఒంగోలు నూతన ఏఎంసి మార్కెట్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, టిడిపి నగర మాజీ అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కఫిల్ బాషా, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు పఠాన్ హనీఫ్‌ఖాన్‌లు సిలార్ పుట్టినరోజు కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్.కాలేషా బాబు, షేక్.అన్వర్ (బాబు), పఠాన్ నాయబ్, షేక్ అల్లాబక్షు (బక్షి), పఠాన్ మహమ్మద్ ఖాన్ (దుంప), చిన్నా, షేక్.అక్బర్, పఠాన్ అహమ్మద్ బాషా, షేక్ సుల్తాన్,షేక్ కాలేషా, బాషా, సయ్యద్ అల్లాబక్షు, ఉమర్, ఆసిఫ్, సయ్యద్ కరీముల్లా, షేక్ ఖాశిం,షేక్. ఖాదర్ బాషా, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

## సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలి

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల హెచ్చరిక






కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళ వారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షుడు వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని అనేకసార్లు ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. కార్యదర్శులు పనిచేస్తూ సిబ్బందితో కూడా పనిచేయించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అయిందని త్వరలోనే ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుంటామన్నారు ఎంతో నమ్మకంతో ప్రజలు అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన గుర్తు చేశారు. రోజుకు ఐదు గంటలు పని చేస్తే చాలు గ్రామంలోని సమస్యలన్నీ సిబ్బందికి తెలుస్తాయన్నారు. గ్రామంలో పర్యటించి, పారిశుధ్యం, విద్యుత్ నీటి వసతి, వీధి దీపాలు వెలుగుతున్నాయా లేదా పరిశీలించి అధికారులతో రివ్యూ చేస్తామన్నారు. మండల కార్యాలయం నుండి బస్టాండ్ వరకు తొలి విడతగా నాలుగు కోట్లు డబల్ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేస్తానన్నారు. మోటుమాల ఊరు వెలుపల నుండి గ్రామంలోనికి దాదాపు 1500 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు వేయిస్తామన్నారు. మండలంలో మత్స్యకార భరోసా 371 మందికి అయిపోయిందని దానిపై దృష్టి సారించాలని ఎఫ్డిఓను ఆదేశించారు. జగనన్న కాలనీలో సర్వే చేసి నివాస స్థలాల్లో ఇల్లు కట్టుకోకుండా ఉన్న వారిని గుర్తించి వారి పట్టాలు రద్దుచేసి అవసరమైన వారికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నివేషణ స్థలాలు కావలసిన వారి జాబితా సిద్ధం చేయాలని అన్నారు. పర్యాటక రంగంగా పల్లెపాలాన్ని తీర్చిదిద్దుతామన్నారు. సమావేశంలో ఎంపీడీవో శేషుబాబు తహసీల్దార్ కె.శాంతి అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం

**117 మందికి రూ.56,26,494 లక్షలు మంజూరు - పార్టీలకతీతంగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

**21 గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్**



నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్ : సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు మండలంలోని ప్రతి గ్రామములో మహిళలు కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని మద్దిరాలపాడు, చదలవాడ, టి.అగ్రహారం, చిరవనుప్పలపాడు, అమ్మనబ్రోలు, కనపర్తి, రాపర్ల, మాచవరం, ఉప్పుగుండూరు, ఓవన్నపాలెం, ఒమ్మేవరం ఇలా మండలంలోని 21 గ్రామాలలో 117 మందికి రూ 56,26,494 లక్షల చెక్కులను పార్టీలకు అతీతంగా మంగళవారం ఉదయం నుండి ఎమ్మెల్యే స్వయంగా ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని అన్నారు అలాగే పెద కుటుంబానికి చెందిన వారు వైద్య ఖర్చుల నిమిత్తం చేసిన అప్పులకు తలకు భారం కాకుండా ఉపయోగపడుతుందన్నారు. అగ్రహారం గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాళ్ళు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంని ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చి చెక్కులు అందించడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం మాచవరం గ్రామంలో యువ నాయకులు గుమ్మడి విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లం సురేంద్రల ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి సాయిబాబా, ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ నాయకులు చాట్ల నారాయణ, ఏఎంసి డైరెక్టర్ షేక్ ఖాజావలి, డాకా శ్రీనివాస్ రెడ్డి, ఉప్పుటూరి హరి, నందిగామ కోటయ్య, మేడికొండ మురళి, జాగర్లమూడి వేణు, ఆళ్ల నాగార్జున, పోలవరపు శ్రీకాంత్, బ్రహ్మరాజు, నున్న ఉమామహేశ్వరరావు, మెట్టు సుబ్బనాయుడు, మాద్రెవుల నరేంద్ర, భూపతి వెంకటేష్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం

**కలెక్టర్ వి.వినోద్‌కుమార్**

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలోని ప్రతి రైతుకు సకాలంలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలి పారు. జిల్లాలో యూరియా పంపిణీ సెచే రైతు సేవ కేంద్రాల వివరాలు ముందుగానే రైతులకు తెలియజేయాలన్నారు. మంగళవారం జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఏసిఎస్ 27 కేంద్రాల ద్వారా 465.700 మెట్రిక్ టన్నుల యూరియాను 4236 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ చెప్పారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎస్ డబ్ల్యూ ఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరిస్తున్న స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య అన్నారు. మంగళవారం ఏపీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ పతాకాన్ని రేపల్లెలో బస్టాండ్ సెంటర్లో ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం విలీన సమస్యలను పరిష్కరించలేదని, ఈ ప్రభుత్వమైనా పట్టించుకోవాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్ కండక్టర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. స్త్రీలకు ఉపయోగకరంగా ఉన్న శ్రీ శక్తి పథకాన్ని దృష్టిలో పెట్టుకుని అదనపు బస్సులు కొనుగోలు చేయాలని కోరారు. రిటైర్డు ఉద్యోగులకు వైద్యసౌకర్యాలు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో మందులు ఇవ్వాలన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు, ఎన్నికల హామీ మేరకు ఐఆర్ ప్రకటించి 12వ పీఆర్సీ కమిషన్ నియమిం చాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్, పాత వైద్య విధానాన్ని అమలు చేయాల న్నారు. ఎస్ ఆర్ బి ఎస్ పథకం పునరు ద్ధరించి ఆర్టీసీ ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ జిల్లా అధ్యక్షులు కుమార్ రేపల్లె డిపో అధ్యక్షులు ఎస్ సురేష్ కార్యదర్శి ఎస్ వి సాగర్ సిఐటియు నాయకులు యడ్లపల్లి కిషోర్ బాబు బాపట్ల డిపో కార్యదర్శి యోగానంద్ రావి శ్రీనివాసరావు డెలిగేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి: అగస్టీన్

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు కు సిఐటియు మండలకమిటీ అధ్యర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా రూ 21వేల వేతనం చెల్లించాలిని,గ్రీన్ అంబాసిడర్ ల కు పంచాయతీ కమిషనర్ జూన్ 20న ఇచ్చిన ఆదేశాల ప్రకారం అక్యూపేషన్ హెల్త్ అలవేన్స్ రు. 4000.లు కలిపి మొత్తం వేతనం రూ 10వేలు ఇప్పించాలని,గ్రామాల లో పంచాయతీ కార్మికులు,పట్టణాలలో మున్సిపల్ కార్మికులు చేసే పని లో తేడా లేదని కానీ వేతనాలలో తేడా సరి కాదని, పంచాయతీ కార్మికుల కు ఇచ్చిన 132,142,680,జీవో లు అమలు చేయాలని,టెండర్ల విషయం లో హైకోర్టు ఇచ్చిన తీర్పుల ను ఖచ్చితంగా అమలు చేయాలని, ఏకరూప దుస్తులు, సబ్బులు,కొబ్బరి నూనె,చెప్పులు ఇవ్వాలని,భీమా రూ 10 లక్షలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమం లో పంచాయతీ కార్మికులు జి. పుల్లారావు, ఇ,రాంబాబు,సిహెచ్.ఏనోకు,యమ్. సుబ్బయ్య లు పాల్గొన్నారు.



## ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు తమ పంటను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు అద్దేపల్లి శ్రీలక్ష్మి సూచించారు మంగళవారం మండలంలోని పేటేరు 1,2 రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ఈ పంట నమోదు కార్యక్రమం వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ పంట నమోదు చేసుకుంటేనే వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు అర్హులవుతారని రానున్న రోజుల్లో ప్రతి పథకం కూడా ఈ పంటను మొదటి అనుసంధానం చేస్తారని అలాగే నానో యూరియా పైన అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. అర లీటర్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాతో సమానమని రైతులు రెండు మూడవ దఫాలో స్ప్రే చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు విఏఏ రాయల్ బాబు, గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన క్యూ ఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రైస్ కార్డుల తో రేషన్ సరుకులు ఏ రేషన్ షాపు నుండి అయినా కార్డుదారుడు తీసుకోవచ్చునని రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి తెలిపారు. మంగళవారం పట్నం లో ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తో కలిసి ఆర్డిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ రేషన్ సరఫరాలో పారదర్శకతను నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్డు ద్వారా కార్డుదారుడు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలకు స్మార్ట్ కార్డు ఎంతో ఉపయో గపడుతుందని ఆమె తెలిపారు. కార్డులో తప్పు ఒప్పులు చేర్పులు మార్పులు సరిచేసుకొనుటకు అక్టోబర్ 31వ తేదీ వరకు ఆయా సచివాల యాల్లో పరిధిలో కార్డుదారుడు సరి చేయించు కోవచ్చునని ఆమె తెలిపారు. సచివాలయ ఉద్యోగి ఇంటికి వచ్చి గతంలో ఉన్న పాత రేషన్ కార్డు తీసుకుని కొత్తగా స్మార్ట్ కార్డు ఇవ్వటం జరుగుతుందని ఆమె తెలిపారు. రేపల్లె నియో జకవర్గ పరిధిలో 83409 మంది రేషన్ కార్డు దారులు ఉన్నారని వీటిలో రేపల్లె మండలంలో 29811వేలు కార్డులు, నగరం మండలంలో 16210 వేలు, నిజాంపట్నం మండలంలో 18904 వేలు చెరుకుపల్లి మండలంలో 18484 మంది రేషన్ కార్డుదారులు ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ కృష్ణా పశ్చిమ డెల్టా సాగునీటి సంఘం చైర్మన్ పి మురళీధర్ రావు రేషన్ షాప్ డీలర్లు రెవిన్యూ



## నానో యూరియా వాడకంతో అధిక దిగుబడులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: నానో యూరియా వాడటంతో మొక్క ఎదుగుదల జరుగుతుందని తద్వారా పంటల దిగుబడి అధికంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలియజేశారు, మంగళవారం జంపని పోతుమర్రు గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం ద్వారా జరిగే ప్రయోజనాలను గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు ఎఈఓ లు పాల్గొన్నారు.



## చింతల, తుమ్మలబైల్ గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, తుమ్మలబైల్ గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంట లను సందర్శించి రైతులకు ఎరువుల యాజ మాన్యం, యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగా హనా కల్పించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఈ-పంట నమోదు, భూసారా పరిరక్షణ పథకాలు గురించి తెలియజేయడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన కిచెన్ గార్డెన్‌ను సందర్శించి రైతులు రసాయనిక ఎరువులు వాడవద్దు అని చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఏ పరిపూర్ణ, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది మద్దయ్య, ఆనందరావు, కాశయ్య, రాజయ్య, ప్రసాద్, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతాంగానికి ఈ ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటలకు అన్ని రకముల కాంప్లెక్స్ ఎరువులు పోషక విలువలు కలిగిన ఎరువులు అన్నీ కూడా మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో మరియు వ్యవసాయ సహకార పరపతి కేంద్రాల్లో మన గ్రోమోర్ కేంద్రాల్లో ప్రభుత్వపరంగా ఎరువులన్నీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం తనను కలిసిన సూర్య విలేకరితో ఏవో సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పంటలు సాగు చేసే ప్రారంభ దశలో రైతులకు అవసరమైన యూరియా డిఏపి 20 20 14 35 14 తదితర పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన ఎరువులన్నీ కూడా అన్ని దుకాణాల్లో రైతులకు అందేలాగా ఏర్పాట్లు చేసినట్లు సంగమేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకుండా రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకుల ద్వారా ఎరువులు రైతులకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అందుకు రైతులు కూడా సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆయా కేంద్రాల్లో ఎరువులు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)వారి సౌజన్యంతో మండలంలోని వెల్లటూరు గ్రామంలో నానో యూరియా మీద అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ నానో యూరి యా వాడటం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నా యని తెలిపారు. అర లీటరు నానో యూరియా బాటిల్ లో 45 కేజీల బస్తాలో ఉండే పోషకా లాన్ని ఉంటాయని తెలిపారు. నానో యూరియా భూమిలో బాగా ఇంకి మొక్కలకి ఎక్కువ అందు బాటులో వస్తుందని చెప్పారు. తద్వారా సాంప్ర దాయ యూరియా బదులుగా నానో యూరియా వాడటం వల్ల దిగుబడి కూడా పెరుగుతుందని ఆయన చెప్పారు. నానో యూరియా ద్రవరూపంలో ఉండడంవల్ల మొక్కలకు బాగా అందు బాటులోకి వస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు వ్యవసాయ విస్తరణ అధికారి వి.బుష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థికి చదువుతోపాటు ఆటలు కూడా అవసరం: ఎంఈవో -2

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యార్థికి చదువు తోపాటు ఆటలు కూడా అవసరమని ఎం ఈ వో-2 కే.వీ. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ వద్ద స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు మంగళవారం నిర్వహించారు. తొలిరోజు ఆటలను ఎం ఈ వో-2 కేవీ శ్రీనివాసరావు. ప్రారంభించారు. సభకు పాఠశాల హెచ్ ఎం డి.సువర్ణ పద్మావతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఈ వో-2 శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఇలాంటి వాతావరణం ఉంటుందన్నారు. చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించిన విద్యార్థి అన్ని విధాలుగా మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. 11 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మంగళవారం వాలీబాల్, కబడ్డీ,కోకో పోటీలు నిర్వహించారు. ఆటల విభాగం కార్యదర్శి పఠాన్ కరిముల్లా ఖాన్, పీ.డీ.ముద్దన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం, ఖాజీపాలెం మధ్య వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట సిబ్బంది ఉన్నారు.

# కోతుల బెడద నుంచి రక్షించాలి





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో ఇండ్లలోకి కోతులు, వీధి కుక్కల బెడదతో పాటు కోతుల సమస్య పెద్ద దోర్నాలలో తలనొప్పిగా మారింది. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లే కోతుల బెడద నుంచి రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఇండ్లలోకి కోతులు వీధి కుక్కలే కాదు కోతులతోనూ ఇబ్బందులే. ప్రజల మొర కోతులను అటవీ ప్రాంతానికి తరలించేందుకు సవాల్‌గా మారిన ప్రక్రియ శాశ్వత పరిష్కారం చూపండి. కోతుల సమస్య తలనొప్పిగా మారిందని, కోతుల బెడద నుంచి రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు. తలుపులు తెరిచినప్పుడు, కిటికీల ద్వారా ఇళ్లలోకి చేరి గదుల్లోని సామాగ్రిని చిందర వందర చేయడం, మనుషులపై దాడి చేయడం జరుగుతుందని, దేవాలయాల వద్ద కొబ్బరి చిప్పలు, అరటిపండ్ల వంటి వాటి కోసం పైకి ఎగబడి భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు.

కోతులతో విసిగిపోతున్నట్లు మండల ప్రాంతాల్లో ఇళ్లలోకి వస్తున్న కోతులతో ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు భయంతో వణికిపోతున్నారు. కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని పంచాయతీ అధికారులు ప్రజలు కోరుతున్నారు.



## నల్ల, తెల్ల పొగాకు నారులు వాడకూడదు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు నల్ల పొగాకు తెల్ల పొగాకు నారును వాడరాదని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సింగోలు రామచంద్రపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా ఎక్కువ వాడటం వలన పంటలకు, మానవ శరీరం మీద చూపు నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు మండలంలో రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా ఎంత స్టాకు వచ్చినదో వివరించారు. ప్రతి రైతు విధిగా రైతు సేవ కేంద్రం సహాయకుల ద్వారా కావలసిన ఎరువులు బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హరికృష్ణ పాల్గొన్నారు.



## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన విద్యుత్తు సిబ్బంది

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యుత్ రంగంలో పెండింగులో ఉన్న తమసమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు జెఏసి నాయకులు సిహెచ్.హరికృష్ణ ఆదేశాలతో మంగళవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం ఉపవిద్యుత్ కేంద్రం వద్ద ఉద్యోగులు సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జెఏసి నాయకులు మాట్లాడుతూ దళారీ వ్యవస్థను రద్దుచేసి కాంట్రాక్టు కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలని జూనియర్ లైనుమెన్లు క్రమబద్ధీకరణ చేసి నియామకాలు చేపట్టాలని 2004 వరకు చేరిన ఉద్యోగులకు పెన్షన్ సదుపాయాలు కల్పించాలని విద్యుత్ రంగానికి సంబంధించి ఉద్యోగుల సిబ్బంది పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో పి.మల్లయ్య, జి.కృష్ణకుమార్, పి.నాగభూషణం, అరుణ్ కుమార్, నారాయణ, రాంప్రసాద్, పుల్లయ్య, సుబ్బారావు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## వాహన చోదకులకు తీరనున్న రైల్వే గేట్ల కష్టాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వాహన చోదకులకు,ప్రయాణికులకు రైల్వే గేటులకు సంబంధించిన కష్టాలు త్వరలో తీరనున్నాయి.భట్టిప్రోలు మండలం లోని భట్టిప్రోలు..పల్లికోన రైల్వే గేట్ల స్థానంలో ఓవర్ బ్రిడ్జిలు రానున్నాయి. మంగళవారం సాయంత్రం ఇందుకు సంబంధించి సర్వే ప్రారంభమైంది.ఈ సందర్భంగా సాత్రా కన్సల్టెంట్ సయ్యద్ చాంద్ భాషా మాట్లాడుతూ భట్టిప్రోలు పల్లికోన ఆర్ అండ్ బి రహదారులపై వాహనాల రాకపోకలు రద్దీ ఏర్పడుతున్న కారణంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే గేట్ల స్థానంలో ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణాలకు రైల్వే శాఖ ప్రణాళికలను రూపొందిం చాల్సిందిగా ఆదేశించినట్లు ఆయన అన్నారు.ల్యాండ్ ఏక్విజేషన్ కొరకు స్థలాల సేకరణ ఆక్రమణల తొలగింపు,తదితర పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రైల్వే శాఖ వారు ఆదేశించారని చాంద్ భాషా తెలిపారు.ఈ కార్యక్రమ జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా భట్టిప్రోలు తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు,రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ నాగేశ్వరావు,ఆర్ అండ్ బి డి.ఈ,ఎన్ హెచ్ 216 ఏఈ పురుషోత్తం రాజు,భట్టిప్రోలు,పల్లెకోన గ్రామాల వీఆర్వోలు పి.కాళీ కృష్ణ, అంబటి ప్రసాద్,గ్రామ సర్వేయర్లు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత



కనిగిరి, మేజర్‌న్యూస్: పరిశుభ్రత ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ తయారుచేసిన 'పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత' అనే కరపత్రాన్ని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ పి.కృష్ణమోహన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్, మాట్లాడుతూ మన జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో మన సమాజంలో పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యమైన జీవితం అవసరమని అది సాధించాలంటే మన శుభ్రత మన బాధ్యత అనుకొని మన ఇల్లు మన వీధి మన ఊరు శుభ్రంగా ఉంటే రోగాలు తగ్గుతాయని ఆరోగ్యంగా ఉంటాము సమాజ అభివృద్ధి చెందుతుందని అన్నారు.సమాజానికి ప్రభుత్వశాఖల సమన్వయంతో గుడ్ హెల్ప్ చేస్తున్న సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు,ఇంటి చుట్టుపక్కల,సామాజిక ప్రదేశాలలో పరిశుభ్రత పాటించడం మన అందరి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛ భరత్ మిషన్,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రజలకు అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,మున్సిపాల్ కార్యాలయం మేనేజర్ ప్రసాద్, శానిటేరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,మెప్మా సిబ్బంది రమణమ్మ,దీప్తి, హనీఫా, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, కరాటే మాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో బహుళ ప్రయోజనాలు: ఆర్డీవో

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు లభిస్తాయని రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి మరియు రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు వారు మంగళవారం నిజాంపట్నం మండల కేంద్రంలోని ఆలపాటి సాంబయ్య 4వ నంబర్ రేషన్ షాప్ వద్ద స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ టెక్నాలజీ సాయంతో ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా లోపారహితంగా తీర్చిదిద్దుతుందన్నారు. ప్రతి నెల ప్రభుత్వం ద్వారా పేదలకు చౌక బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నారని స్మార్ట్ రేషన్ కార్డు ఉంటే రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా బియ్యం, సరుకులు, తీసుకోవచ్చని చెప్పారు. ఇక రైస్ కార్డు బదులుగా వాటి స్థానంలో స్మార్ట్ న్యూ రైస్ కార్డులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మోర్ల శ్రీనివాస రావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ మతి భాస్కరరావు, చెరుకుపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాతా ఏడుకొండలు, నిజాంపట్నం టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబు, నిజాంపట్నం వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షులు మైదా నరేష్ యాదవ్, ఫైబర్ బోర్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, స్వర్ణాంధ్ర బోట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, పీత సాయిబాబు, కన్నా మీరయ్య, లంకే మీరయ్య, కేసన మోహనరావు, కేసన బాబురావు, బిసి సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు,అధికారులు, వీఆర్వోలు, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలు చేయడం తగదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల సిఎస్ పురం పంచాయతీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి తనపై చేసిన నిరాధార ఆరోపణలు సమంజసం కాదని ఖండిస్తున్నట్లు సిపియం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు ఊసావెంకటేశ్వర్లు ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల అండ చూసుకుని స్థలాలు భూములు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకుంటున్నట్లు ప్రభుత్వ కార్యాలయాల్లో బెదిరిస్తున్నట్లు అంతేకాకుండా ఎస్టీ కుటుంబాలచే కరెంటు మోటారువైర్లు దొంగతనాలు చేయిస్తున్నట్లు ఇతర పలు ఆరోపణలు నాపై చేసివున్నారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అదేవిధంగా నాపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని లేనిపక్షంలో బహిరంగంగా ఆరోపణలు చేసినందుకు తనపరువుకు భంగం కలిగించినందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఊసా వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు.




## చాగొల్లు గ్రామంలో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో యూరియా తక్కువ వినియోగం, పచ్చిరొట్ట పంటల సాగు చేయాలని రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కరేడు పరిధిలోని రైతు సేవ కేంద్రంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవ సాయాధికారి డి.విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు భూసారమును కాపాడుకోవాలని అందుకోసం ప్రధాన పంటకి ముందు పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ పంటలు సాగు చేయాలని తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రం నందు సంప్రదించి, విత్తనాలు తీసుకొని సాగు ద్వారా యూరియా అధిక వాడకం వల్ల మొక్కలు ఏపుగా పెరిగి పుష్పించుట ఆలస్యం జరిగి,ఉత్పత్తిలో నాణ్యత కోల్పోవడం జరుగుతుందని, తెగుళ్ళు, పురుగులు ఎక్కువ ఆశించటం వల్ల సాగు ఖర్చులు పెరుగుతాయని, నేల నీరు పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మానస ప్రియదర్శిని, షేక్ మసూద్ బాషా, యం.కిషోర్ బాబు పాల్గొన్నారు.



## రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం వేంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమల మాట్లాడుతూ ప్రతి రైతు తను వేసిన ప్రతి పంటను పంట నమోదు ఈక్రాప్ బుకింగ్ చేపించుకోవాలని ఈక్రాప్ బుకింగ్ వల్ల రైతుకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. అదేవిధంగా రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, నానో ఎరువులను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పంటకు అవసరమైన యూరియా మోతాదులో సగభాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలని , భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి మాత్రమే ఎరువులను వాడాలని అదేవిధంగా ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను వాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, వీరాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నమస్తే పథకం ద్వారా వ్యర్థాల సేకరణ: కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రారంభమైన "నమస్తే" పథకం ద్వారా మంగళవారం వ్యర్థ సేకరణ కార్మికులు నమోదు కార్యక్రమం 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ ఈ నమస్తే" పథకం ద్వారా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు రాష్ట్రంలోని పురపాలక సంఘాల సమగ్ర సమన్వయంతో కలిసి వ్యర్థ సేకరణ కార్మికులను గుర్తించి వారికి "నమస్తే" పథకం లో వారికి కలిగే ప్రయోజనాలను గురించి మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఈ సమావేశం ద్వారా వారికి తెలియజేశారు. ఈ నమస్తే కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ "నమస్తే" పథకం ద్వారా వ్యర్థ సేకరణ కార్మికుల వారి యొక్క పేర్లు నమోదు చేయించుకొని గుర్తింపు




కార్డులు ఇవ్వడం, వారికి వివిధ ప్రభుత్వ పథకాల ప్రయోజనం కల్పించడం జరుగుతుందని అన్నారు పని చేసే ప్రదేశంలో వారు ప్రమాదాల బారిన పడకుండా సంరక్షించడానికి అవసరమైన పి.పి.ఈ కిట్లను అందించడం జరుగుతుందని, సురక్షితమైన భద్రత, మెరుగైన ఆరోగ్య సేవలు వారికి అందించడం మొదలగునవి వారికి సమకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కోఆర్డినేటర్ టి.అనిల్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి.హెచ్.కరుణా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో మంగళవారం ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పలు వార్డుల్లో పర్యటించారు. తెల్లవారుజామునే పురపాలక సంఘ కార్యాలయము నందు శానిటరీ ఇన్స్పెక్టర్ల, సచివాలయ పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులతో సమావేశమై వార్డులలో రోజు నిర్వహించే పారిశుధ్యం గురించి కొన్ని సూచనలు చేశారు. వార్డుల నందు ప్రతిరోజు పర్యటించి పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడేదిలేదని హెచ్చరించారు. 23 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహంను పరిశీలించారు. వసతిగృహం పరిసరాలు మొత్తం పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉండడం గుర్తించి సిబ్బందిని వివరాలు అడిగారు. అప్పటికప్పుడే జె.సి.బి పిలిపించి దానితో వసతి గృహం పరిసరాల మొత్తాన్ని దగ్గరుండి బాగు చేయించారు. అలాగననే పారిశుధ్య కార్మికుల ద్వారా మిగతా పరిసరాలను కూడా శుభ్రం చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి.హెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## పాఠశాలలు తనిఖీ చేసిన ఎంఇఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం, శీలంవారిపల్లె కె.వి.నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల అదేవిధంగా ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాలలను ఎంఇఓ కొండారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు బోధనాకిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలలకు అందించిన ఎఫ్ఎల్‌యన్, తరల్ విద్యాసామగ్రిని ఉపయోగించాలని బోధనా కిట్లు ఉపయోగించి బోధన చేయాలని అదేవిధంగా స్వచ్ఛ పాఠశాలల కోసం నమోదు చేసుకోవాలని స్వచ్ఛ పాఠశాలలకు ఎంపికకు వసతులు ఇతర అంశాలను తీసుకుని స్వచ్ఛ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎంఇఓ కొండారెడ్డి ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రజా పంపిణీ సజావుగా నిర్వహించండి

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఏవైతే ప్రభుత్వం సరుకులు అందిస్తుందో వాటిని సజావుగా పంపిణీ చేసే విధంగా చూసుకోవాలని తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ మరియు పౌరసరఫరాల కమిటీ సమావేశంలో ఆమె తెలియజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎంపీపీ అమూల్య, ఎంపీడీవో చెన్నారావు, సొసైటీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి పాల్గొన్నారు. మండలంలో 26 రేషన్ షాపుల ద్వారా మండలంలోని రేషన్ కార్డు కారులందరికి రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతున్నాయని, త్వరలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్మార్ట్ కార్డులను కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ ప్రతిష్టతను పెంచే విధంగా పంపిణీని సజావుగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ కమిటీ మెంబర్లు, వీఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.








# మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ఎంతో ఉత్సాహంగా మంగళవారం ప్రారంభ య్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ జె.సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 300 మందికిపైగా క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు. బుధవారం కబడ్డీ, చెస్, బ్యాట్మెంటన్, వాలీబాల్, యోగా, కోకో మొదలైన విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జె దైవ భిక్షం సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో బిబి హెచ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ వాసుదేవరావు, ప్రిన్సిపల్ గంగాధర్, జెడ్పి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజిని, డివిజనల్ కోఆర్డినేటర్ కె.నాగేశ్వర రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సీతాదేవి, జై.శ్రావణి పాల్గొన్నారు.



## ర్యాష్ డ్రైవింగ్‌పై పోలీసులు కొరడా

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో అధిక స్పీడ్‌తో వాహనాలు నడుపుతూ వారిపై పోలీసులు కొరడా జులిపారు. ర్యాస్ డ్రైవింగ్ చేస్తూ, సైలెన్సర్‌తో షాట్లు వేస్తున్న, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో పట్టణంలో హల్చల్ చేస్తున్న కొందరు యువకులను మంగళవారం పట్టణ సిఐ రాంబాబు స్టేషన్‌కి తరలించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలు నడిపితే తోలు తీస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి హెచ్చరికలు చేశారు.

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోపీచంద్ ప్రకాష్ ఏకగ్రీవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 14న తిరుపతిలో జరిగిన జి.జె.ఎల్.ఏ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఎన్నికల్లో నెల్లూరు జిల్లా ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న గారపాటి గోపీ చంద్ ప్రకాష్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన మంగళవారం తెలిపారు. జోన్ 3 నుండి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి అసోసియేషన్ ను బలోపేతం చేస్తానని తెలిపారు.



## క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

దర్శి, మేజర్‌న్యూస్: యువత జూదలకు అలవాటు పడి తమ జీవితాలతో పాటు తమ కుటుంబాలను కూడా నాశనం చేసుకోవద్దని దర్శి సీఐ వై.రామారావు సూచించారు. ప్రస్తుతం ఆసియా కప్–2025 క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. కొంతమంది యువత ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బెట్టింగ్ అనేది చాలా ప్రమాదకరమైనటువంటిదని, ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి యువత చేత బెట్టింగులు పెట్టించడం లేదా బెట్టింగులు కాయడం చేసినట్లయితే వారి మీద కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సిఐ హెచ్చరించారు. గతంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడిన వారి పైన పోలీస్ యంత్రాంగము పూర్తిస్థాయిలో నిఘా ఉంచడమైనది. ముఖ్యంగా విద్యార్థులు ప్రస్తుతం ఎగ్జామ్స్ రోజులు కాబట్టి అందరూ కూడా శ్రద్ధగా మీ మీ పరీక్షలు రాసి మంచి గ్రేడింగులు సంపాదించుకోవాలి, అంతేగాని చెడు వ్యసనాలకు అలవాటు పడి క్రికెట్ బెట్టింగులు ఆన్లైన్లోనూ, నేరుగాను కాయడము చేశారంటే మీ తల్లిదండ్రులను మోసం చేసినట్లే అవుతుందన్నారు. దర్శి పట్టణంలో ఆకస్మికంగా యువత ఎక్కువగా ఉండే ప్రాంతాలైన టీ స్టాల్సు, టిఫిన్ సెంటర్స్, స్కూల్ కాలేజీ జోన్లలో ఆకస్మికంగా తనిఖీ చేసి కొంతమంది కుర్రవాళ్ళ ఫోన్లలో ఏదైనా ఆన్లైన్ గేమింగ్ యాప్ లు ఉన్నాయేమోనని తనిఖీ నిర్వహించారు. అక్కడ ఉన్న కుర్రవాళ్ళకి సీఐ రామారావు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## విద్యుత్తుశాఖ విజిలెన్స్ విస్తృత తనిఖీలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం పరిధిలోగల గ్రామాలలో మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్, విభాగం. ఆపరేషన్ విభాగం సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఏడి సురేష్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో 42 మంది అధికారులు 125 మంది సిబ్బంది కలిసి 42 బృందాలుగా ఏర్పడి 42 14 సర్వీసులను పరిశీలించగా ఈ తనిఖీలు సర్వీస్ మీటర్లు ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ వాడిన నలుగురికి రూ 2.0 లక్షలు అలాగే మీటర్ లేకుండా డైరెక్టర్ గా వాడుతున్న ఇద్దరికీ రూ 0.30 లక్షలు అలాగే ఇతర కేటగిరిలో విద్యుత్తు వాడిన నలుగురికి రూ 0.8 లక్షలు అనుమతి చెందిన లోడు కంటే ఎక్కువ విద్యుత్ వాడిన 42 మందికి రూ 4.5 లక్షలు అపరాధ రుసుము విధించినట్లు ఆయన చెప్పారు. మొత్తం రూ 7.6 లక్షలు రికవరీ అయ్యాయని అన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ మీటరు సీల్స్ను తప్పనిసరిగా చూసుకోవాలని సీల్స్ పాడైపోవడం, తుప్పు పట్టి ఉండి పోవటం వంటి పరిస్థితులలో వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేయాలని. ఈ తనిఖీలలో ఆపరేషన్ జి .భాస్కరరావు, డి ఈ ఈ ఆపరేషన్ ఎన్. సురేష్ బాబు, డి ఈ ఈ, డిపి ఈ విజయ్ శ్రీనివాస్, స్థానిక ఏ ఈ సహదేవుడు, డివిజన్లో డీఈఈ లు, ఏ ఈ ఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోలేరమ్మ సారె



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని శాంతినగర్ నందు వందలాది మహిళలు ఆధ్వర్యంలో శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి సారె అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సారె సందర్భంగా మహిళలు తమ భక్తితో, కోరికలతో కూడిన పసుపు, కుంకుమ, పువ్వులు, పూలు, పండ్లు, చీరతో గ్రామంలో విధుల్లో శోభాయాత్రగా బయలుదేరి శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవలయానికి చేరుకోని భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ పూజలు చేసి సారె సమర్పించారు. గ్రామం, దేశం పాడిపంటలతో సుభిక్షంగా వుండలని పూజలు చేశారు. శ్రీ పోలెరమ్మ సారె సందర్భంగా అలయాన్ని ప్రత్యేక పూలతో, విద్యుత్ ద్వీపాలతో అలంకరించారు. సారె అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మరపుకుంట్ల, కొటాలపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మరపగుంట్ల, కొటాలపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలానే ఈ పంట ప్రాముఖ్యత గురించి తెలిపారు. వరి నారుమడి, కంది పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని రైతులు ఇంకా వాటికోసం మన రైతు సేవా కేంద్రాల నందు వెళ్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## స్వస్థనారి సశక్త్‌పై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ స్వస్థనారి సశక్త్ పరివార్ గురించి సిబ్బందికి మంగళవారం అవగా హన కల్పించారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు. ఈ నెల 17వ తేదీ ఆత్మకూరు, 18-అలగాయపాలెం, 19-కొల్లూరు పాడు, 20-మన్నేటికోట, 22-కె.రాజుపాలెం, 26-రామకృష్ణా పురం, 29-ఉలవపాడు నందు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. స్త్రీలకు సంబం ధించి బిపి, షుగరు, క్యాన్సర్, గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె ఉషారాణి అన్నారు .మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. కాలుష్యం కారణంగా ఓజోన్ పొర దెబ్బతింటున్నదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. ఓజోన్ పొర సంరక్షణపై డిజిటల్ క్లాస్ రూమ్‌లో వీడియో ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డి.విజయకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన: చందోలు ఎస్ఐ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం గ్రామంలోని గ్రామస్తులతో డ్రగ్స్ ఎవరు వినియోగించకూడదని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతి ఒక్కరు వ్యాపారస్తులు అందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని వాతావరణం సరిగా లేనందున కాలువలు పొంగిపొర్లుతున్నందున మీ పిల్లలు ఈతకు వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి తగిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, బైకు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనిచందోలు ఎస్ఐ ఎం.వెంకట శివకుమార్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసిన డిఎస్పీ

హనుమంతుపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ను మంగళవారం తనిఖీ చేసిన కనిగిరి డి.ఎస్.పి శ్రీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ చేసి సిబ్బంది తో మాట్లాడి వారికి ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న టెక్నాలజీల గురించి సూచనలు చేయడం జరిగింది పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ పరిసరాలు వివిధ గదులు విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ డిడీ ఫైల్స్ మరియు తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పేరు వారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసి ఎస్‌హెచ్‌ఓకి పలు సూచనలు చేసారు. 194 మిస్సింగ్ కేసులు మరియు పాత పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, రోడ్డుప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యల తీసుకోవాలని గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్/కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఖాజావలి, హనుమంతుని పాడు కె.మాధవ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్టును వాడాలి: ఏవో శిల్ప



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గురుగు బాడు, వెలిగండ్ల గ్రామాలలో రింగ్ టైప్ వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్ మీద ఆత్మ ఆధ్వర్యంలో ఎఫ్ఐఎసి కనిగిరి వారి సౌజన్యంతో ప్రదర్శన క్షేత్రము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి టి.శిల్ప, ఆత్మ బిటియం సురేఖ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి టి.శిల్ప మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ అంటే వానపాములను ఉపయోగించి సేంద్రీయ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చే ప్రక్రియ ద్వారా ఎరువు తయారీ అవుతుంది. వర్మీ వాష్ అనేది వర్మీ కంపోస్టింగ్ బెడ్‌ల నుండి సేకరించిన ద్రవ సారం. దీనిని నీటితో కలిపి మొక్కల ఆకులపై పిచికారి చేయవచ్చు. వర్మీ కంపోస్ట్ మొక్కలకు అవసరమైన పోషకాలను అందించి వాటిని బలంగా పెరిగేలా చేస్తుంది. వర్మీ కంపోస్ట్ నేల నాణ్యతను పెంచుతుంది. నేలలో నీటిని నిలువ ఉంచే సామర్థ్యాన్ని మెరుగు పరుస్తోంది. వర్మీ వాష్ ను నీటితో కలిపి మొక్కల ఆకులపై పిచికారి చేయడం ద్వారా మొక్కలు త్వరగా పోషకాలను గ్రహి స్తాయి. అలాగే వర్మీ వాష్ మొక్కల పెరుగుదల, పూత ఎక్కువగా రావడంలో ఉపయోగపడు తుంది. వర్మీ వాష్ చీడపీడలను నివారించడం లో సహాయ పడుతుంది.అలాగే రైతులందరూ రసాయనిక ఎరువుల వాడకం తాగించాలని వానపాముల ఎరువు తయారు చేసుకోవాలని తెలిపారు.

## నూతన బజాజ్ షోరూం ప్రారంభించిన: ఎంపిపి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నూతన బజాజ్ టూ వీలర్ వాహనాలను పండగల ఆఫ ర్లు బజా జ్ షోరూం అందిస్తుందని వినియో గదారులు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు అన్నారు. ఈ మేరకు మంగళ వారం నిజాంపట్నం బస్టాండ్ సెంటర్ బాపట్లకి వెళ్లే రహదారి కాంప్లెక్స్ లో సౌమ్య బజాజ్ నూతన షోరూంను హరినాద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బైకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసేందుకు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ ఆఫర్ మరియు దసరా ఆఫర్లతో సౌమ్య బజాజ్ ఫెస్టివల్ అవుట్ లైన్ తో మీ ముందుకు వచ్చిం దని కొనుగోలుదారులు సద్వి నియోగపరుచు కోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సొసైటీ మాజీ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు, నిజాంపట్నం పంచాయతీ వైస్ సర్పంచ్ మోపిదేవి మార్కండే యులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, నాయుడు వెంకటేశ్వరరావు, ఆదిశేషు, చికెనం శ్రీనివా సరావు, ప్రోపరేటర్ నూతన పార్టీ భాను తదితరులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్ ఎంఈఓ2 తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని భవిత సెంటర్ నందు జరుగుతున్నటువంటి ఫిజియోథెరపీ క్యాంపును ఎంఈఓ 2 రమణయ్య సందర్శించారు. ఈ ఫిజి యోథెరపీ క్యాంపు ప్రతి మంగళవారం జరుగును. సిడబ్ల్యూ ఎస్ఎన్ పిల్లలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ 2రమణయ్య సూచించారు. భవిత సెంటర్లోని రికార్డ్స్ అన్నిటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి.పుల్లయ్య, ఐఈ ఆర్‌పిలు కె.శ్రీనివాసులు, ఎస్.తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



## టీడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్‌ను సత్కరించిన అంజుమన్ కమిటి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ హుస్సేన్‌ను అంజుమన్ కమిటి పాలకవర్గం మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలి యజేశారు. భవిష్యత్ లో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంజు మన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ కాలేశా, సెక్రటరీ కరీ ముల్లా, ట్రెజరర్ మహమ్మద్ ముస్తఫా, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ ఖాసిం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హుస్సే న్, బుజ్జి, రఫీ, రబ్బాని, రసూల్, ఫిరోజ్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ సమస్యలపై పోరాడాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎపి యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.శరత్ బాబు అధ్యక్షతన ఒంగోలు యన్‌జిజిఓ హోమ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్‌సి హెచ్ కృష్ణా రెడ్డి, ప్రత్యేక అహ్వానితులుగా బాపట్ల జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ నాగేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, 14 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు హాజరవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర సంఘం తీసుకోబోయే అన్ని చర్యలకు కట్టుబడి పని చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎపి యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె.శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఒంగోలులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతనంగా బాపట్ల జిల్లాకు ప్రకాశం జిల్లా నుండి వెళ్ళిన 4 తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు చీరాల తాలూకా యూనిట్ అధ్యక్షులు చింతా శేషుబాబు, కార్యదర్శి కొండవీటి శ్రీనివాస రావు, అద్దంకి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, కార్యదర్శి టి.రమేష్ బాబు, పర్చూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు టిసుధాకర్, కార్యదర్శి సిహెచ్ పూర్ణచంద్ మాజీ అధ్యక్షులు కె.పి.దాస్‌ని, మార్టూరు అధ్యక్షులు పి.చంద్ర శేఖర్‌ని, బాపట్ల జిల్లా ఆడ్ హాక్ కమిటీ చైర్మన్ పి.నాగేశ్వర రావు, కార్యదర్శి సుధాకర్ తదితరులను జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.శివ కుమార్, సహాధ్యక్షులు యం.వెంకటేశ్వర రావు, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.మాధవి జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, పి.రామాంజనే యులు, బి.కృష్ణ కిషోర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు షేక్ మోమిన్, పి.విజయ్ కుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొత్త పల్లి మంజీశ్, షేక్ మాగ్దుం షరీఫ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ సిహెచ్ శిరీష, అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనటం జరిగినది.

## తక్కువ పెట్టుబడితో అధిక ఫలసాయం



పంగులూరు, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక ఫలసాయం పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని రేణింగవరం కస్యాపురం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మాట్లాడారు. అధిక మోతాదులో యూరియా వాడుటవలన వాతావరణ, జల కాలుష్యం మరియు భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని, దీనికి బదులుగా జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, నానో యూరియా అవసరానికి తగినట్లుగా ఉపయోగించడం వలన నేల ఆరోగ్యం, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధూళిపాళ్ళ నారాయణ స్వామి మరియు ధూళిపాళ్ల కోటేశ్వరరావు, వ్యవసాయ సహాయకుడు సాయి కృష్ణ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పాత మార్కెట్ స్థల ప్రైవేటీకరణ తగదు

### స్థలాన్ని పరిశీలించిన సిపిఎం బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని పాత మార్కెట్ స్థలం ప్రైవేటీకరణ చర్యలను భారత కమ్యూనిస్టు పార్టీ నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. మంగళవారం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు నాయకత్వంలో ఆ పార్టీ బృందం నగరపాలక సంస్థకు చెందిన 83 సెంట్ల స్థలాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి నగర నడిబొడ్డున ఉన్న కోట్లాది రూపాయల విలువ కలిగిన ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే చర్యలపట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన అనేక షాపులను వ్యాపారులకు అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తోందని, అదే విధంగా పాత మార్కాట్ స్థలంలో కూడా షాపింగ్ కాంప్లెక్స్‌ను మున్సిపాలిటీ స్వయంగా నిర్మించి, అద్దెల ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి. రమేష్, తంబి శ్రీనివాసులు, బి.వి రావు, టి. మహేష్, జి. ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు సిహెచ్. రాంబాబు, జి శేషయ్య, రామకృష్ణ, బావన్నారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వేటపాలెం, మేజర్‌న్యూస్:వేటపాలెం రోటరీక్లబ్ ప్రోబస్ క్లబ్ సంయుక్తంగా రోటరీ క్లబ్ నందు మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షలకు ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వైద్యులు సుమారు వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 11మందికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏవి సురేష్, క్లబ్ కార్యదర్శి అక్కల చంద్రశేఖర్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా స్మార్ట్ విజన్ ఐహాస్పిటల్ పిఆర్వో మాధవన్ మాట్లాడుతూ, పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి వైద్యంతోపాటు ఇతర సేవలు కూడా తగ్గింపు రేట్లతో హాస్పిటల్ తరఫున చేస్తామని తెలియజేశారు. రోటరీ చార్టెడ్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం తొలుత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఓఏ మాధవన్, టెక్నీషియన్ మనోజ్, పిఆర్ఓ గోపీచంద్, రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్స్ కొత్త శ్రీనివాసరావు (వాసు) కారంచేటి శివరామకృష్ణ, ప్రతి వెంకట సుబ్బారావు, బట్ట మోహన్‌రావు, రొటేరియన్స్ పోలవరం చంద్రశేఖర్, పద్మనాభుని శ్రీనివాసరావు, ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు వి సుబ్బారావు , ఆవుల పున్నయ్య, బీరక సుబ్రహ్మణ్యం, బిబిహెచ్ కళాశాల కరస్పాండెంట్ చల్ల వాసుదేవరావు, కోసనం నాగబాంబ, ప్రోబస్ సభ్యులు స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.





## ఫోక్సో కేసును ఫాల్స్‌గా రిఫర్ చేయబోవడాన్ని అడ్డుకోండి

### – డీఈఓతో దళిత నేత నీలం –

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో లైంగిక వేధింపులపై నమోదైన ఫోక్సో కేసును ఫాల్స్‌గా రిఫర్ చేయబోవడాన్ని అడ్డుకోవాలని దళిత నేతలు నీలం నాగేంద్రరావు, పొటికలపూడి జయరాంలు డీఈఓ కిరణ్ కుమార్‌ను డిమాండ్ చేశారు. మంగళవారం దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జయరాంలు డీఈఓను ఆయన చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా వారు సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసు గురించి డీఈఓ తో మాట్లాడారు. సింగరాయకొండ ఎస్సై మహేంద్ర నిర్వాకంపై కలెక్టర్, ఎస్పీలకు రిపోర్టు పంపాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ ను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించిన విషయమై ప్రశ్నించగా, ఫోక్సో కేసును ఫాల్స్‌గా రిఫర్ చేస్తున్నామని, సంతకాలు పెట్టాలని తమను అడిగారని, అయితే తాను సంతకం పెట్టలేదన్నారు. స్పందించిన డీఈఓ కిరణ్ కుమార్ సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర నిర్వాకంపై కలెక్టర్ ఎస్పీలకు రిపోర్టు పంపుతానన్నారు. పాకల జడ్పీ హైస్కూల్ టీచర్లు మాధవరావు, సుబ్బారెడ్డిల సస్పెన్షన్ ఫైలు సర్క్యులేట్ చేయాలని ఆదేశించారు. డీఈఓ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ఉన్నారు.

## విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

పంగులూరు,మేజర్‌న్యూస్: విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భముగా శ్రీవిశ్వకర్మసిద్దు సేవాట్రస్ట్ సిద్దు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో చందులూరి కామాక్షమ్మ జుజ్జూరి శకుంతలమ్మ గార్ల జ్ఞాపకార్థం పంగులూరు వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సిద్దు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా పంగులూరు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, ముప్పవరంలో 50 అడుగుల ఎత్తులో భారీ విశ్వకర్మ ఎయిర్ బెలూన్ ను ఆవిష్కరించామని తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, విశ్వకర్మ భగవాన్ చిత్రాలతో నిర్మించిన ఎయిర్ బెలూన్ అందరిని అలరిస్తుంది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, సికేఎస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధమైన స్మార్ట్ రైస్ కార్డులు: తహసీల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలంలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ సిద్ధంగా ఉన్నట్లు తాసిల్దార్ పి. సింగారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 14,874 క్యూఆర్ కోడ్ బేసిడ్ స్మార్ట్ రైస్ కార్డులు వచ్చాయని, వాటిని త్వరలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. ఇకనుండి ఈ కార్డుల ద్వారానే రేషన్ రైస్ పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ సింగారావు తెలిపారు.

## పోతలపాడులో రైతు ఆత్మహత్యపై అధికారుల విచారణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతలపాడు గ్రామంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో తర్లుపాడు మండల తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, ఎస్ఐ బి.బ్రహ్మనాయుడు, వ్యవసాయ అధికారి పి. జ్యోష్ణ దేవి పాల్గొన్నారు.వివరాల్లోకి వెళితే, పోతలపాడు గ్రామానికి చెందిన రైతు, ఆర్థిక ఇబ్బందులు మరియు వ్యవసాయంలో నష్టాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు మృతుడు ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన అధికారులు, ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంట నష్టాలు, రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మృతుని కుటుంబానికి అందాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు

### జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులు, సిబ్బంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు చేపడుతున్నారు. మద్యం దుకాణాల సమీప ప్రాంతాల్లో, బస్టాండ్‌లు, పార్కులు, రోడ్డుపై, ఇతర ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడేలా ప్రవర్తించే వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులు నిర్మానుష్య ప్రాంతాలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, ఖాళీ స్థలాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం దుకాణాల పరిసరాల్లో బహిరంగంగా మద్యం సేవించకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందుబాబులు తమ ప్రవర్తనను మార్చుకోవాలని, లేనిపక్షంలో చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని స్పష్టం చేశారు. ఈ విధమైన తనిఖీలు కూడా కొనసాగుతాయని ఎస్పీ తెలియజేశారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాల్సిందిగా, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వెంటనే డయల్ 112 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కరేడ్‌లో ఇండోసోలో వద్దంటూ జేపసీ సంతకాల సేకరణ




ఒంగోలు,మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఇండో సోలో కరేడు వద్దు దొనకొండ ప్రాంతం ముద్దు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి సంతకాల సేకరణాన్ని చేపట్టారు. విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నేత యువ గళం అధినేత నారా లోకేష్ గతంలో ప్రకాశం జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఇండో సోలో సోలార్ ప్యానల్ తయారీ ప్రాజెక్ట్ 65 వేల కోట్ల ప్రాజెక్టును దొనకొండ ప్రాంతంలో మారుస్తామన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రకాశం జిల్లా ప్రజలను చైతన్యవంతులు చేసుకొని అన్ని ప్రాంతాల్లో సంతకాల సేకరణ ఉద్యోగ ఉపాధ్యాయ కర్షక కార్మిక విద్యార్థి యువత ప్రకాశం జిల్లా అభివృద్ధి లక్ష్యంగా భాగస్వామ్యలు చేసుకుని ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తామని రాయపాటి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజీవ్, దళిత జాగృతి రాష్ట్ర అధ్యక్షులు రబ్బవరపు ప్రేమ్ కుమార్, బీసీ యువజన సంఘం అధ్యక్షులు చిత్తారి నరేష్ యాదవ్, అశోక్, ఈస్టర్, సూర్య, కృష్ణ, తదితరుల విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 69వ ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ కరాటే టోర్నమెంట్, సెలక్షన్స్

ఒంగోలు, మేజర్‌న్యూస్:ప్రకాశంజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 69వ జిల్లా స్కూల్ గేమ్స్, సెలక్షన్స్ మంగళవారం ఒంగోలు గద్దలగుంట ఓరియంటల్ హై స్కూల్ ఆవరణలో జరిగాయి. 14 అండర్ 17, 19 బాల బాలికలు 150 మంది ఈ కరాటే సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలను ప్రకాశంజిల్లా కరెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు అభినందించారు. ఈ పోటీలను ఓరియంటల్ హై స్కూల్ హెడ్మాస్టర్ పద్మావతి ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ సెక్రెటరీ చెక్క వెంకటేశ్వర్లు మహిళ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శిరీష. పిడి సురేష్ తోపాటు కరాటే పోటీలకు న్యాయ నిర్ణేతలుగా నల్లూరి మోహన్ రావు ఒంగోలు. శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం. ఎస్ డి. శేషావలి గిద్దలూరు. షేక్ వహీదా కనిగిరి. బి వెంకటేశ్వర్లు కొత్తపట్నం తదితరులు వ్యవహరించారు.

